కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ : బుధవారం, 24 ఏప్రిల్ 2024
సంపుటి: 14, సంచిక: 19, పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## నేడు ఇంటర్ ఫలితాలు విడుదల

**30న విడుదల కానున్న టెన్త్ ఫలితాలు**

**తెలంగాణ విద్యాశాఖ వెల్లడి**




**హైదరాబాద్ ఏప్రిల్ 23(నిఘా న్యూస్):** తెలంగాణలో పదో తరగతి పరీక్షా ఫలితాలను ఈ నెల 30న మంగళవారం విడుదల చేయనున్నారు. ఉదయం 11 గంటలకు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కార్యాలయంలో ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం విడుదల చేస్తారు. ఈ మేరకు ఎస్ఎస్సీ బోర్డు –మిగతా 2వ పేజీలో

## మండి పోతున్న ఎండలు

**ఎనిమిది రోజుల పాటు వేడి తరంగాలు ఉండే అవకాశం** 02

వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ



# ఉచితాలను ప్రోత్సహించవద్దు

**ఉప రాష్ట్రపతిగా పనిచేసిన తాను రాజకీయాల్లోకి రాను**

**అసభ్యంగా మాట్లాడేవారు అవినీతి పరులను తిరస్కరించాలి**


**ఎవరికైనా సరే ఓటు మాత్రం ఖచ్చితంగా వేయండి**

**నేతలు పార్టీలు మారడం ట్రెండ్‌గా కాదు డిస్టబ్రింగ్ ట్రెండ్**

**పద్మవిభూషణ్ స్వీకరించిన వెంకయ్యకు అభినందనలు**

**వెంకయ్య నివాసంలో మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమం**





**న్యూఢిల్లీ ఏప్రిల్ 23(నిఘా న్యూస్):** ఏ పార్టీకి ఓటు వేయాలనుకుంటే ఆ పార్టీకి ఓటు వేయండి కానీ ప్రజలంతా ఓటింగ్‌లో తప్పకుండా పాల్గొనండి అంటూ మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు కోరారు. ఓటు అన్నది మన హక్కు అని, అది ప్రజాస్వామ్యాన్ని నిలుపుతుందని అన్నారు. అన్ని రాజకీయపార్టీలు ప్రజాస్వామ్య బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. అలాగే ఓటర్లు తమ ఓటర్ స్లిప్ వేరిఫై చేసుకోవాలని, ఓటు ఉందా లేదా అన్ని సిరచూసు కోవాలన్నారు. వెంకయ్య నాయుడు నివాసంలో మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మవిభూషణ్ స్వీకరించిన వెంకయ్య నాయుడును ఢిల్లీలోని తెలుగు సంఘాలు, ప్రముఖులు, జర్నలిస్టులు అభినందించారు. అనంతరం వెంకయ్య మాట్లాడుతూ తాను చేసిన సేవలను గుర్తించి కేంద్రం పద్మ విభూషణ్ ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. ఉప రాష్ట్రపతిగా పనిచేసిన తరువాత మళ్ళీ రాజకీయాల్లోకి రావడం మంచిది కాదని భవించా అందుకే రాలేదని తెలిపారు. ఇకపై ప్రజలతో ఉంటా అని స్పష్టం చేశారు. ప్రజా సమస్యలను, ఇతర అంశాలను నిన్న కూడా ప్రధానితో చర్చించినట్లు చెప్పారు. ఇకపై పార్టీ రాజకీయాల్లోకి వెళ్ళనని తేల్చిచెప్పేశారు. సాధారణ రాజకీయాల గురించి స్పందిస్తూ ఉంటానని –మిగతా 2వ పేజీలో

## చెల్లికి అప్పు ఇచ్చిన దుర్మార్గుడు జగన్

**జగన్ పాలనలో తీవ్రంగా నష్టపోయిన రాష్ట్రం**

**శ్రీకాకుళం కార్మికులకు ప్రత్యేక ఉపాధి**

**పాతపట్నం ప్రజాగళం సభలో చంద్రబాబు**

**జడ్జి ముందు ప్రమాణం చేసిన బాబు**

**శ్రీకాకుళం ఏప్రిల్ 23(నిఘా న్యూస్):** తండ్రి ఆస్తి మొత్తం కొట్టేసి చెల్లికి వాటా ఇవ్వకుండా.. అప్పు ఇచ్చిన దుర్మార్గుడు జగన్ అని టిడిపి అధినేత చంద్రబాబు విమర్శించారు. జగన్ పాలనలో రాష్ట్రం, ప్రజలు నష్టపోయారన్నారు. రైతుల పొలాల్లో సర్వే రాళ్లపైనా జగన్ తన ఫొటో వేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. శ్రీకాకుళం జిల్లా –మిగతా 2వ పేజీలో





## మోదీపై ఫిర్యాదును పరిశీలిస్తున్న ఈసీ

**మోదీ చేసిన 'చొరబాటుదారు' వ్యాఖ్యలపై కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు** 02




## నేటి నుంచి కెసిఆర్ బస్సుయాత్ర

**మే నెల 10 వరకు బస్సు యాత్ర కొనసాగుతుంది**

**బస్సుకు తెలంగాణ భవన్‌లో పూజలు** 02





## మోదీ ఎవరికి దేవుడు..!

**మోదీని దేవుడు అంటున్న బండి సంజయ్**

**బలహీనవర్గాల బాహుబలి కాసాని**

**అతడిని గెలిపించాల్సిన బాధ్యత అందరిది**

**రాజేంద్రనగర్‌లో కేటీఆర్ ప్రచారం**



**హైదరాబాద్ ఏప్రిల్ 23(నిఘా న్యూస్):** బలహీన వర్గాలను ఒక్కటి చేసిన బాహుబలి కాసాని జ్ఞానేశ్వర్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాసాని ఎంతోకాలంగా రాజకీయాల్లో ఉంటూ ప్రజల కోసం పనిచేశారని అన్నారు. నిజాయితీగా మారుపేరుగా నిలిచారని అన్నారు. మంగళవారం చేవెళ్ల లోక్‌సభ పరిధిలోని రాజేంద్రనగర్‌లో కాసాని జ్ఞానేశ్వర్‌కు మద్దతుగా కేటీఆర్ రోడ్ షో నిర్వహించారు. చేవెళ్ల అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ నామినేషన్ సందర్భంగా బద్వేల్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు కేటీఆర్ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ బలహీనవర్గాలకు –మిగతా 2వ పేజీలో



## మమత గుండాలను వేలాడదీస్తాం

**మమతా బెనర్జీపై అమిత్‌షా తీవ్ర విమర్శలు**

**రాయ్‌గంజ్ ఏప్రిల్ 23(నిఘా న్యూస్):** కేంద్రమంత్రి అమిత్ షా, తణమూల్ కాంగ్రెస్(టీఎంసీ) అధినేత్రి, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆ రాష్ట్రంలో ఎన్నికల ప్రచారానికి వెళ్లిన అమిత్ షా, మమతా బెనర్జీ వైఫల్యాలను ఎండగట్టారు. సీఏఏ చట్టం ప్రకారం హిందూ శరణార్థులందరికీ పౌరసత్వం లభిస్తుందని ఆయన చెప్పారు. రాయ్‌గంజ్ నుంచి బీజేపీ ఎంపీగా –మిగతా 2వ పేజీలో

## మీ బిడ్డకు తోడుగా...దేవుడి దయ ప్రజల అండ ఉన్నాయి

**విజయనగరం మేమంతా సిద్ధం సభలో వైస్ జగన్**




**విజయనగరం ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** తోడేళ్లంతా ఏకమై తనవిరీదకు యుద్ధానికి వస్తున్నారని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే పెత్తందార్లకు, నారా కౌరవ సైన్యానికి బుద్ధి చెప్పేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. టీడీపీ అధినేత చంద్రబాబు వెనక బీజేపీ, కాంగ్రెస్ ఉన్నాయని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఒకరు ప్రత్యక్షంగా మరొకరు పరోక్షంగా మద్దతిస్తున్నాయని విమర్శించారు. ఒక్క జగన్ విరీదకు బాబు, దత్తపుత్రుడు, బీజేపీ, కాంగ్రెస్ ఎగబడుతున్నారని మండిపడ్డారు. ఇంత మంది తోడేళ్లు ఏకమై తన విరీద యుద్ధానికి వస్తున్నారని తెలిపారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన 'మేమంతా సిద్ధం' బస్సు యాత్ర 21వ రోజు మంగళవారం విశాఖపట్నం, విజయనగరం –మిగతా 2వ పేజీలో

## వైభవంగా హనుమాన్ శోభాయాత్ర

**గౌలిగూడ నుంచి బందోబస్తు మధ్య ప్రారంభం**

**గౌలిగూడ రామాలయం పూజల్లో పాల్గొన్న కిషన్ రెడ్డి** 02



## పవన్ సంపాదన 114.76 కోట్లు

**పిఠాపురంలో జనసేనాని నామినేషన్**



**కాకినాడ ఏప్రిల్ 23(నిఘా న్యూస్):** జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పిఠాపురం ఎమ్మెల్యే అభ్యర్థిగా మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా తన నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి పవన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో నటుడు నాగబాబు, పిఠాపురం టీడీపీ ఇంచార్జి వర్మ పాల్గొన్నారు. కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం చేబ్రోలులోని నివాసం నుంచి పవన్ భారీ ర్యాలీగా –మిగతా 2వ పేజీలో

## 100 రోజుల్లో... కొడంగల్‌కు ఐదు వేల కోట్లు

**4 వేల కోట్లతో మక్తల్- నారాయణ పేట్- కొడంగల్ ఎత్తి పోతలు**

**పాలమూరు అభివృద్ధిని అడ్డుకున్న డీకే అరుణ**

**ఐదేళ్లు అండగా ఉంటే వందేళ్ల అభివద్ధి చేస్తాను**

**కొడంగల్ పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డి**




**కొడంగల్ ఏప్రిల్ 23(నిఘా న్యూస్):** శత్రువు చేతిలో డీకే అరుణ కత్తిలా మారారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కొడంగల్ ప్రజల ఆశీర్వాదం వల్లే తాను తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యానన్నారు. 33 వేల ఓట్ల మెజార్టీతో –మిగతా 2వ పేజీలో

## 60 రోజుల్లో... కవితపై చార్జిషీట్ దాఖలు

**కేజ్రీవాల్,కవితకు మరో 14 రోజుల రిమాండ్**

**కవిత కేసుపై నేడు మరోమారు విచారణ**



**న్యూఢిల్లీ ఏప్రిల్ 23(నిఘా న్యూస్):** ఢిల్లీ మద్యం కేసులో అరెస్టయిన ఆప్ జాతీయ కన్వీనర్, ఢిల్లీ సీఎం అరవింద్ కేజీవ్రాల్, భారాస ఎమ్మెల్సీ కవిత జ్యుడీషియల్ కస్టడీని రౌస్ అవెన్యూ కోర్టు పొడిగించింది. ఈ కేసులో ఇద్దరికీ మరో 14 రోజుల పాటు కస్టడీని పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. మే 7న –మిగతా 2వ పేజీలో

## ఎమ్మెల్యేగా గెలిస్తే దక్షిణం దిశ మారుస్తా

### విశాఖ దక్షిణ ఎమ్మెల్యే అభ్యర్థిగా వాసుపల్లి నామినేషన్



**విశాఖపట్నం, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ పార్టీ విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎంఎల్ఏ అభ్యర్థిగా మంగళ వారం టర్నర్ చౌల్ట్రీ వద్ద గల మహారాణి పేట తహసీల్దార్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి వద్ద వాసుపల్లి సంతోష్ కుమార్ నామినేషన్ వేయటం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు మారినా దక్షిణ నియోజక వర్గం అభివృద్ధి చెందడం లేదన్నారు. నియోజక వర్గంలో ఉన్న మత్స్యకారులు, ముస్లింలు ఇతర వర్గాలు వెనుకబడి ఉన్నారని విచారం వ్యక్తం చేశారు. తాను ఎమ్మెల్యేగా గెలిస్తే దక్షిణం దిశ దశ మారుస్తాను అన్నారు. ఈ నియోజక వర్గంలో రైతు బజార్ లేక నిరుపేద ప్రజలు అవస్థలు పడుతున్నారు అన్నారు. పోర్టు కాలుష్యం బెడద అధికంగా ఉంటుంది అన్నారు. నామినేషన్‌కు వెళ్ళే ముందు భారీ ర్యాలీ నిర్వహించారు. నియోజక వర్గంలోని పలు ప్రాంతాల మీదుగా వచ్చిన ర్యాలికి ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ ర్యాలీకి మద్దతు గా విశాఖ ఎంపి అభ్యర్థి సత్యా రెడ్డి, సీపీఎం గాజువాక అభ్యర్థి జగ్గునాయుడు సిపిఐ విశాఖ పశ్చిమ అభ్యర్థి విమల తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామిని దర్శించుకున్న కార్పొరేటర్



**గడ్డి అన్నారం, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశామని గడ్డి అన్నారం డివిజన్ బిజెపి కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని ఉన్న ప్రసన్నాంజనేయ స్వామి ఆలయానికి కుటుంబ సమేతంగా దర్శించుకుని, ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ హనుమాన్ జయంతి సందర్భంగా భగవంతుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుకున్నట్లు ఆశిస్తున్నట్లు తెలిపారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు




**హబ్సిగూడ, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** హబ్సిగూడ స్ట్రీట్ నెంబర్-1లోని రామాలయంలో హనుమాన్ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ గాయం శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ముక్కులు తీర్చుకున్నారు. అనంతరం ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేతలు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి, ఆలయ అర్చకులు శ్రీనివాస్ శర్మ పాల్గొన్నారు.

## మల్లాపూర్ లో కాంగ్రెస్ నేతల ప్రచారం



**నాచారం, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతరెడ్డికే ఓటు వేయాలని ఉప్పల్ నియోజకవర్గం ఇంఛార్జి పరమేశ్వర్‌రెడ్డి, ధనపాల్ రెడ్డి పేర్కొన్నారు. సునీత రెడ్డి గెలుపుతోనే దేశానికి మలుపు సాధ్యమన్నారు. దేశానికి రాహుల్ గాంధీ ప్రధాని కావాలంటే మల్కాజిగిరి పార్లమెంట్ నుంచి సునీత రెడ్డిని గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. మల్లాపూర్ డివిజన్ అశోక్ నగర్ లో పట్నం సునీత రెడ్డి గెలుపు కోసం మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ నాయకుల తో కలిసి పరమేశ్వర్ రెడ్డి ,మల్లాపూర్ ఇంచార్జి ధనపాల్ రెడ్డి పాదయాత్ర చేపట్టారు. ఇంటింటికి తిరుగుతూ పట్నం సునీత రెడ్డి హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. పదేళ్ల బీజేపీ పాలనలో దేశంలో అభివృద్ధి మాటే లేకుండా పోయిందన్నారు. సంక్షేమ పథకాలు కనుమరుగయ్యాయన్నారు. కార్పొరేట్ శక్తుల కోసమే బీజేపీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కాప్రా సాయి గౌడ్ నెమలి అనిల్, శ్రీకాంత్ రెడ్డి సుదర్శన్ జమీలా బేగం దంతూరి రాజు బాలరాజ్ గౌడ్ మల్లిక్ శ్రావణీ ముని ఫసియుద్దీన్ ఉపేందర్ రెడ్డి, అశోక్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు




**నాగార్జునసాగర్, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** నాగార్జునసాగర్ లోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఈనెల 5వ తేదీన బీఆర్ఎస్ పార్టీకి రాజీనామాలు చేసిన త్రిపురారం మండలానికి చెందిన నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి నాయకత్వంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. హిల్ కాలనీలోని మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి నివాసంలో తాజా మాజీ సర్పంచులు, ఉపసర్పంచులు వార్డ్ మెంబర్లు, మైనార్టీ సెల్, ఎస్సీ ఎస్టీ సెల్ ముఖ్య నాయకులు కార్యకర్తలు సుమారు 400 మందికి పైచిలుకు మంగళవారం సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్‌లోకి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో సర్పంచులు కలగాని శ్రావణ్, బాబుసాయిపేట సర్పంచ్ మద్దూరి శ్రీనివాస్, సత్యనారాయణపురం సర్పంచ్ జొన్నలగడ్డ రమేష్ రెడ్డి, కామారెడ్డి గూడెం సర్పంచ్ అలవలపాడు సర్పంచ్ చెవుల రామయ్య రాజేంద్రనగర్, సర్పంచ్ గుండ్లపల్లి సునీత వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచులు బొబిడి అనంతరెడ్డి జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డి మాజీ ఎంపిటిసి రెమడాల హసేన్ ఉప సర్పంచ్లు వేగుళ్ల శ్రీనివాస్ గుడిపాటి వెంకన్న చిన్న మట్టయ్య కాపు వారి గూడెం ఉపసర్పంచ్ చేపూరి మట్టయ్య చారి ధర్మ అరుణ్ కుమార్ రెడ్డి గున్నూరు సూరారెడ్డి గున్నూరు కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల నాయకులు మండల పార్టీ అధ్యక్షుడు ముడి ముళ్ళ బుచ్చిరెడ్డి జెడ్పిటిసి భారతి భాస్కర్ నాయక్ ఎంపీపీ గౌరవ సలహాదారుడు అనుముల శ్రీనివాస్ రెడ్డి బిట్టు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మోడీని మరోసారి పీఎం చేద్దాం: ఈటల జమున



**రామంతపూర్, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గానికి బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఈటలను గెలిపించాలని కోరుతూ మంగళవారం కార్పొరేటర్ బండారు శ్రీవాణి ఆధ్వర్యంలో రామంతపూర్ డివిజన్ పరిధిలోని నెహ్రూ నగర్ ఇందిరానగర్ తదితర ప్రాంతాల్లో నిర్వహించిన ప్రచారానికి ఈటల జమున హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దూరదృష్టి గల ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత్ ముందడుగు వేసి మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. మోడీని ప్రధానమంత్రి చేయడానికి ప్రజలంతా సిద్ధంగా ఉన్నారన్నారు. కార్పొరేటర్ శ్రీవాణి, రాష్ట్ర బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి మాట్లాడుతూ సబ్కా సాత్ సబ్ కా వికాస్ అనే నినాదాన్ని అక్షరాల ఆచరణలో చూపెడుతున్న ప్రధాని మోడీ భారతీయుల జీవితాల్లో పెద్ద ఎత్తున మార్పు తీసుకువచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పారెడ్డి,జిల్లా బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు బండి పద్మ, ముత్తినేని జగదీష్, గడ్డం సాయికిరణ్, బాలకృష్ణ గౌడ్, కుమారస్వామి, రేవు నరసింహ, మాణిక్యం సంతోష్, వెంపటి శ్రీనివాస్, మహేశ్వర్ రెడ్డి, వేముల తిరుపతయ్య, బి.లింగం దయానంద రెడ్డి, బొడ్డుపల్లి ఆనంద్ తమ్మల రవి, జటా ధీరజ్ తాళ్ళమంగా అంబటి భాగ్యలక్ష్మి అరుణ, వీణ తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం

### కొండా సంగీత రెడ్డి



**బాలాపూర్, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** దేశంలో జరిగిన అభివృద్ధి చేవెళ్ల పార్లమెంట్ సెగ్మెంట్ లో జరగాలంటే బీజేపీని గెలిపించాలని బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి సతీమణి సంగీత రెడ్డి అభ్యర్థించారు. మంగళవారం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బీజేపీ క్వార్టర్స్, త్రివేణీ నగర్ లో బీజేపీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం మీర్పేట్ బీజేపీ కార్యాలయంలో మీర్పేట్ కార్పొరేషన్ పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జీ కోలన్ శంకర్ రెడ్డి అధ్యక్షుడు పెండ్యాల నర్సింహ కార్పొరేటర్లు కీసర గోవర్ధన్ రెడ్డి, పెండ్యాల శివపార్వతితో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలోనే నరేంద్ర మోడీ తో పోటీపడే నాయకులు ఎవరూ లేరని, దేశ ఆర్థిక వ్యవస్థను ప్రపంచంలో 11వ స్థానం నుండి 5వ స్థానానికి తీసుకొచ్చిన ఘనత ఆయనదని అన్నారు. దేశంలో ప్రతిఒక్కరి ఆరోగ్య భద్రతకు ఆయుష్మాన్ భారత్, ఆర్థికంగా బలపడడానికి వీధి వ్యాపారులకు ముద్ర లోన్లు, యువత ఉద్యోగ అవకాశాలకు ఐటీ, ఫార్మా ఇండస్ట్రీ తీసుకొచ్చిన ఘనత నరేంద్రమోడీ దని అన్నారు. చేవెళ్ల పార్లమెంటు పరిధిలో బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపిస్తే కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు తెచ్చి అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఆర్థికాభివృద్ధి, 33 శాతం మహిళలకు రిజర్వేషన్, పేదరికం నుండి కొన్ని కోట్ల మంది ప్రజలు బయటపడ్డారని, ప్రధానమంత్రి అవాస్ యోజన పథకం ద్వారా నిరుపేదలకు ఇళ్లు కట్టిచ్చారని మేక్ ఇన్ ఇండియా విశ్వకర్మ స్కీం, మైనార్టీలకు ప్రత్యేక స్కీం లతో అనేక మంది లబ్ధి పొందారని అన్నారు. అంతకుముందు స్థానిక నాయకులు మాట్లాడుతూ నీతి, నిజాయితీకి కొండా మారుపేరని, ప్రజలకు సేవ చేయడానికి రాజకీయాల్లోకి వచ్చారని అన్నారు. మీర్పేట్ కార్పొరేషన్ లో కార్యకర్తల సమన్వయంతో నాయకులందరూ కష్టపడి పనిచేసి మంచి ఆధిక్యం ఇస్తామని అన్నారు.

# కూరగాయల వ్యర్థాలతో ఎరువుల తయారీ



### ప్రైవేటు భాగస్వామ్యంతో ప్రణాళిక సిద్ధం

### ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు

**ఉప్పల్, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** రాబోవు రోజుల్లో వీక్లీ మార్కెట్లు, ఉప్పల్ వెజిటేబుల్ మార్కెట్ వ్యర్థాలపై ట్రాన్స్ పోర్ట్ భారం తగ్గించనున్న ఉప్పల్ అధికారులు భారం తగ్గించనున్నారు. ఉప్పల్ సర్కిల్ లోని ఉప్పల్ డివిజన్ శాంతినగర్ వప్రా కంపోస్టింగ్ సొల్యూషన్స్ యార్డును ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు మంగళవారం సందర్శించారు. నిర్వాహకుల ద్వారా నిర్వహణ విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ విధానంలో గ్రీన్ వేస్ట్ అనగా కూరగాయలు పండ్ల తొక్కలు, ఆకు కూరలు మొదలగు వాటిని వినియోగించి ఎరువు తయారు చేస్తున్న విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. సేంద్రియ ఎరువు తయారు చేయు విధానాన్ని ప్రజల వద్దకు తీసుకు వెళ్ళుటకు ముఖ్యంగా ఈ విధానాన్ని అపార్ట్మెంట్ గేటెడ్ కమ్యూనిటీ వారి ద్వారా ఉత్సాహం చూపే రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ వారిద్వారా ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని అందుకు జిహెచ్ఎంసి ఉప్పల్ సర్కిల్ సహకారం పూర్తిగా అందించనున్నట్లు డిప్యూటీ కమిషనర్ తెలియజేశారు. ఈ విధానానికి ఉప్పల్ సర్కిల్లో ఉన్న వెజిటబుల్ మార్కెట్ దాదాపు 20 వీక్లీ మార్కెట్ల కూరగాయల వినియోగించనున్నట్లు, వ్యర్థాలను సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ విధానంలో భాగంగా తడి చెత్తను ఈ విధంగా ఉపయోగించి ఎరువు తయారు చేయడమే కాకుండా ట్రాన్స్ పోర్ట్ కు అయ్యేటువంటి ఖర్చులు కూడా నివారించవచ్చని డిప్యూటీ కమిషనర్ తెలియజేశారు. నిర్వాహకులు కుమారి పావని మున్సిపాలిటీ ద్వారా ప్రజల్లోకి సంయుక్త నిర్వహణకు తాము సుముఖంగా ఉన్నట్లు నిర్వాహకురాలు కుమారి పావని డిప్యూటీ కమిషనర్ కు తెలిపారు.



మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చెనగారి లక్ష్మారెడ్డిని శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బడం గ్ పేట్ దావూద్ ఖాన్ గూడ సర్వే నెంబర్ 2 భూ బాధితులు గుడ్ల శ్రీనివాస్ మహరాజ్, కర్రె రమేష్, కర్రె ఉమాకాంత్, కర్రె సురేష్ తదితరులు.

*-బాలాపూర్, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):*

## కాసాని నామినేషన్ కు బిఆర్ఎస్ నేతలు



**పహాడీషరీఫ్, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** చేవెళ్ల పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నామినేషన్ కు జల్పల్లి మున్సిపాలిటీ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ యంజాల అర్జున్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి చేవెళ్ల బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ను భారీ మెజార్టీతో గెలిపించుకుందామని తెలిపారు. ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు కాసాని జ్ఞానేశ్వర్ విజయానికి కృషి చేస్తామన్నారు. ప్రజలంతా కేసీఆర్ వైపు ఉన్నారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## దేవులపల్లి రమేశ్ కు సాహిత్య పురస్కారం



**సిద్దిపేట, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** త తెలంగాణ కవుల సంఘం, కళా సూర్య కల్చరల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రవీంద్ర భారతిలో డా,జనువాడ రామస్వామి, రచించిన విజయలక్ష్మి వెంకటేశ శతకం, పద్య పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కవి సమ్మేళనంలో సాహిత్య రంగంలో విశేష కృషిచేసిన దేవులపల్లి రమేశ్ కు సాహిత్య పురస్కారం వరించింది. ఈ మేరకు ముఖ్య అతిథి డాక్టర్ మామిడి హరికృష్ణ, తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ సంచాలకులు, పద్మ శ్రీ కొలకలూరి ఇనాక్, అనుముల ప్రభాకరా చారి, వెంకట నారాయణ, చేతుల మీదుగా సాహిత్య పురస్కారాన్ని అందుకున్నారు. రచయిత దేవులపల్లి రమేశ్ మాట్లాడుతూ తెలుగు సాహిత్యం చరిత్ర, తెలుగు భాష గొప్పతనం, మన తెలుగు బాషాను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల నుండి కవులు కళాకారులు పాల్గొన్నారు.

## వెలుగు గుట్టలో హనుమాన్ జయంతి



**ఉప్పల్, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** ఉప్పల్ క్రికెట్ గ్రౌండ్ పక్కన గల వెలుగు గుట్టలో శ్రీ మల్లిఖార్జున స్వామి దేవాలయంలో క్షేత్రపాలకుడుగా కొలువై భక్తుల అభీష్టాలను నెరవేర్చే శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారికి మంగళవారం హనుమత్ విజయోత్సవం సందర్భంగా స్వామివారికి విశేషముగా పంచామృతాభిషేకము, సోడసద్రవ్యాలతో అభిషేకము, సింధూరాభిషేకము, తమల పాకులతో అర్చన మహా మంగళ హారతి తీర్థప్రసాద వితరణ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ విశేషమైన కార్యక్రమాలకు ఆలయ అర్చక సిబ్బందితో పాటు గొరిగే మల్లేష్ నాగమణి దంపతులు రుక్మపాల్ రెడ్డి దంపతులు శ్రీనివాస్ రణధీర్ రెడ్డి కుటుంబ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం



**కారేపల్లి, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** కారేపల్లి మండల పరిధిలోని భరత్ నగర్ కాలనీ బీసీ కాలనీ ప్రాంతానికి చెందిన బట్టు చంద్రకళ భరత్ నగర్ కాలనీలో మైప్ప వీరయ్య కుటుంబ దాసరి భద్రయ్య కుటుంబానికి మైనార్టీ నాయకులు షేక్ గౌసుద్దీన్ మంగళవారం ఆర్థిక సాయం అందజేశారు. ఆదివారం తుఫాను ప్రభావంతో బట్టు చంద్రకళ ఇంటి పైకప్పు కూలి పోవడంతో ఇంట్లోని సామాగ్రి మొత్తం తడిసి ముద్దయినాయి. ఆర్థిక పరిస్థితి సరిగా లేని ఆ కుటుంబానికి షేక్ గౌసుద్దిన్ ఆర్థిక సాయం చేసి వారి కుటుంబానికి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో రవీందర్ గౌడ్ ఎండి కలియుల్లా ఖాన్ సోమందుల నాగరాజు బీసీ కాలనీ సావిత్రి పెద్దలు సమ్మయ్య వెంకన్న నాగేశ్వరరావు భరత్ నగర్ కాలనీ చెందిన పెద్దలు ముత్తయ్య వినోద్ బాలకృష్ణ భద్రయ్య ఫిరోజ్ అబ్దుల్ వాహెబ్ ముస్తాక్ సోను మోసిన్ షేక్ సద్దాం తదితరులు పాల్గొన్నారు.

# విజయోత్సవంలోనూ సంస్కారం



**కొత్తపేట, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేటలోని ప్రియదర్శినీ బాలవిహార్ లో కుకునూరి జానకీ సత్య ప్రవల్లిక పదోతరగతి చదువుతోంది. సోమవారం ప్రకటించిన పదో తరగతి వార్షిక పరీక్షల ఫలితాల్లో ఆమె 572 మార్కులతో ఉత్తీర్ణత సాధించింది. ప్రియదర్శిని నుంచి పదో తరగతిలో ఉత్తీర్ణులైన 20మందిలో ప్రవల్లికదే ప్రథమ స్థానం. ఈ విజయానికి ఆమె తల్లిదండ్రులు గణపతి పట్టాభిరామయ్య, మాణిక్యాంబలు ఎంతగానో సంతోషించారు. ఏ తల్లిదండ్రులైనా ఇలాగే సంతోషిస్తారు. తమ ఆనందాన్ని వ్యక్తం చేయడానికి మిత్రులకు, శ్రేయోభిలాషులకు మిఠాయిలు పంచుతారు. ఇష్టదైవాన్ని ఆరాధిస్తారు. కానీ పట్టాభిరామయ్య, మాణిక్యాంబ ఇంకాస్త ముందుకెళ్ళి ఆలోచించారు. తమ అమ్మాయిని ఇంత ఉన్నతంగా తీర్చిదిద్దిన ప్రియదర్శిని బాలవిహార్ కు ఏదైనా చేయాలనుకున్నారు. ప్రవల్లిక పేరు మీద స్కూల్ కి ఏదైనా సమకూర్చాలని అభ్యర్థిస్తూ పదివేల రూపాయల విరాళం ఇచ్చారు. తమ కుమార్తె మాదిరే భవిష్యత్తులో అందరి బిడ్డలూ బాగా చదువుకోవడానికి తోడ్పడే ఏ సదుపాయమైనా అందుబాటులోకి రావాలని వారు కోరుకున్నారు. తక్కువ ఫీజులతో క్రమశిక్షణతో కూడిన విశిష్ట బోధనను తమ అమ్మాయికి అందించినందుకు కృతజ్ఞతా భావంతో తామీవిధంగా స్పందించామనీ నిజానికి స్కూలు రుణం తీర్చుకోగలిగేది కాదని వారన్నారు. చదువుకుని వృద్ధిలోకి వచ్చి,ఉన్నత స్థాయికి ఎదిగి బాల్యంలో తమను తీర్చిదిద్దిన పాఠశాల పట్ల కృతజ్ఞతా భావంతో విరాళాలివ్వడం అక్కడక్కడ కనబడుతోంది. కానీ తల్లిదండ్రులే చొరవ తీసుకుని తమ కుమార్తె విజయ దరహాసాన్ని అందరిలోనూ చూడాలనుకోవడం, అందుకోసం విరాళమివ్వడం అపురూపమనే చెప్పాలి. ఇలాంటి విశాల దృక్పథం పిల్లల్లో ఉత్సాహాన్ని నింపటంతోపాటు వారిలో అత్యుత్తమ సంస్కారానికి అంకురార్పణ చేస్తుందని, సమాజ ఉన్నతికి దోహద పడుతుందని స్కూలు కరస్పాండెంట్ అద్దంకి బుద్ధచంద్రదేవ్ అన్నారు. సాధారణ ఫీజులనే వసూలు చేయలేక పోతున్న ప్రస్తుత సమయంలో ఒక పేరెంట్ నుండి ఇలాంటి స్పందన రావడం తనను ఆశ్చర్యానికి, ఆనందానికి గురిచేసిందని ఆయన చెప్పారు.

# రామంతపూర్ లో కాంగ్రెస్ నేతల ప్రచారం



**రామంతపూర్, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీతా రెడ్డి గెలుపు కోసం మంగళవారం రామంతాపూర్ డివిజన్ అధ్యక్షుడు మహమ్మద్ రఫీక్ ఆధ్వర్యంలో చేతి గుర్తుపై ఓటు వేసి గెలుపు కోసంప్రచారం చేశారు. ఈ కార్యక్రమానికి పిసిసి ప్రతినిధి మొహమ్మద్ తోఫిక్ ఏ బ్లాక్ ప్రధాన కార్యదర్శి సూర్య మురళి గౌడ్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లపు శ్రీకాంత్ యాదవ్, రామంతాపూర్ డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సంధ్యారాణి రామంతాపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి సందీప్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గరిక సుధాకర్ ఎస్సీ సెల్ అధ్యక్షులు ముత్యాల బాబు బీసీ సెల్ అధ్యక్షులు సతీష్ గౌడ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు రుద్రాల నరసింహ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మొగిలి లింగం ఉష, సత్తయ్య రామంతాపూర్ అంబేద్కర్ సేవా సంఘం అధ్యక్షులు జంగయ్య భాస్కర్ మొహమ్మద్ షఫీక్ మొహమ్మద్ జిల్లు లఘుసాని శ్రీనివాస్ గౌడ్ మెంగ శోభ, నాసు రమేష్ జంగయ్య మైనార్టీ నాయకులు షకీల్ మహమ్మద్, అజీజ్ ఖాన్ కాశమల్ల శంకర్, విజయ్, శాగా శ్రీధర్, మల్లికార్జున్, సుధాకర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# బిడ్డకు బిడ్డకు మధ్య.. ఎడం ఉంటేనే తల్లికి ఆరోగ్యం

### ప్రసూతి వైద్య నిపుణులు డా.కే.స్వాతి



**తాండూరు, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** బిడ్డకు బిడ్డకు మధ్య రెండు సంవత్సరాలు ఎడం ఉండి ప్రసవం అయితేనే తల్లి శిశువు ఆరోగ్యంగా ఉంటారని ప్రసూతి వైద్య నిపుణులు డా.కే.స్వాతి గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు సూచించారు. ఈ సందర్భంగా ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ కే.స్వాతి మాట్లాడుతూ తాండూరు పట్టణ కేంద్రంలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మూర్తి ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా ప్రసవానికి వచ్చే గర్భిణీ స్త్రీలకు సాధారణ ప్రసవాలు చేయడానికే అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని వివరించారు. సాధారణ ప్రసవం అయిన బాలింతలు, శస్త్ర చికిత్సతో ప్రసవం అయిన బాలింతలు తిరిగి గర్భం దాల్చాలనుకునేవారు రెండు సంవత్సరాల ఎడం తప్పనిసరి పాటించాలని గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు సూచించారు. గర్భ నిరోధక ప్రాముఖ్యతను వివరించారు. శస్త్ర చికిత్సతో ప్రసవం అయిన బాలింతలు బిడ్డకు బిడ్డకు మధ్య ఎడం పాటించకుంటే కలిగే ఆరోగ్య నష్టాలను వివరించారు. సాధారణ ప్రసవం అయిన బాలింతలు, శస్త్ర చికిత్సతో ప్రసవం అయిన బాలింతలు సైతం బిడ్డకు బిడ్డకు మధ్య ఎడం పాటించకుంటే రక్తహీనత బారిన పడే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. మొదట శాస్త్ర చికిత్సతో ప్రసవం అయిన బాలింతలు బిడ్డకు బిడ్డకు మధ్య ఎడం పాటించి మళ్లీ గర్భం దాల్చితే రెండోసారి ప్రసవం సాధారణ ప్రసవం కావడానికి ఆస్కారం ఉందని భరోసా కల్పించారు. ప్రసవానికి ప్రసవానికి మధ్య ఎడం పాటించడానికి గర్భ నిరోధక తాత్కాలిక పద్ధతిని అనుసరించి అన్ని ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రులలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అంతరా సూదులు అందుబాటులో ఉన్నాయని దీని ప్రభావం మూడు నెలల పాటు ఉంటుందని తెలిపారు. దీంతో ఎటువంటి దుష్ప్రభావం లేదని విశ్వాసం కల్పించారు. దీంతోపాటు మాత్రలు సైతం అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఇంకా తదితర తాత్కాలిక గర్భ నిరోధక పద్ధతులు ఉంటాయని తెలిపారు. శస్త్ర చికిత్సతో శిశువును జన్మనిచ్చే తల్లులు అవసరం అనుకుంటే శస్త్ర చికిత్స సమయంలో కాపర్టీ (పి పి ఐ యు సి డి) వేయించుకోవడం ఉత్తమమని సూచించారు. బిడ్డకు బిడ్డకు మధ్య ఎడం పాటించడంతో తల్లి ఆరోగ్యం మెరుగుపడుతుందని సూచించారు. బాలింతలు సురక్షిత గర్భనిరోధక తాత్కాలిక పద్ధతులు పాటిస్తూ, ఆరోగ్యంగా ఉంటూ, ఆరోగ్య శిశువును జన్మనిస్తారని ఆకాంక్షించారు.


# ఓటింగ్ శాతం పెంచేందుకు ఎన్జీవోలు కృషి చేయాలి

### విశాఖ జేసీ కె.మయూర్ అశోక్




**విశాఖపట్నం, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** సార్వత్రిక ఎన్నికల్లో వంద శాతం ఓటింగ్ లక్ష్యాలను చేరుకోవటంలో అధికార యంత్రాంగానికి, ఓటర్లకు సహకారం అందించాలని జాయింట్ కలెక్టర్, తూర్పు నియోజకవర్గ ఆర్.వో.కె.మయూర్ వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను కోరారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వారందరితో ప్రత్యేకంగా సమావేశ మయ్యారు. వివిధ అంశాలపై చర్చించారు. ఎన్నికల ప్రక్రియలో పూర్తి సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు పట్టణ ప్రాంతంలో ఓటు హక్కు వినియోగించుకోవటంలో ఓటర్లు ఉత్సాహం కనబరచటం లేదని వారిని ప్రోత్సహించి వారంతా తప్పకుండా ఓటు వేసేలా ఎన్.జి.వో.లు కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. పోలింగ్ రోజున ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల అవసరాల రీత్యా యంత్రాంగం తరపున వసతులు కల్పిస్తున్నామని, ఎన్.జి.వో.లు కూడా తమ వంతు సహాయం అందించాలన్నారు. అనంతరం ఎన్.జి.వో.లు అడిగిన ప్రశ్నలకు జేసీ సమాధానాలు ఇస్తూ వారి సందేహాలను నివృత్తి చేశారు. సమావేశంలో తూర్పు నియోజకవర్గ ఎన్నికల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా కేంద్రాలలోనే ధాన్యం విక్రయాలు




### వ్యవసాయ శాఖ అధికారి రాంబాబు

**పోలవరం, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** రైతులు పండించిన ధాన్యాన్ని రైతు భరోసా కేంద్రాలలో విక్రయాలు జరుపు కోవాలని పోలవరం మండల వ్యవసాయ శాఖ అధికారి రాంబాబు రైతులకు సూచించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారి రాంబాబు మాట్లాడుతూ రబీ సీజన్ 2024-2025 కు సంబంధించి పోలవరం1,పాత పట్టి సీమ,గూటాల 2,గూటాల1 నాలుగు రైతు భరోసా కేంద్రాలలో రైతులు పండించిన ధాన్యాన్ని విక్రయించుకోచ్చునని ఏఓ తెలిపారు.గ్రేడ్ రకం క్వింటాకు 2203 రూపాయలు కామన్ రకం 2183 గా నిర్ణయించడం జరిగిందని ఆయన తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో గోనెసంచులు కూడా రైతులకు అండగా ఉన్నాయని,వరి పంటల కోతల అనంతరం కొనుగోలు కేంద్రాలలో రైతులు పేర్లు నమోదు చేసుకోని గోనె సంచులు తీసుకోవాలని కోరారు.ముందుగా తెలియ పరిచినచో రైతు భరోసా కేంద్రాలలో లారీ లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మండలంలో వరి పంట సాగు చేస్తున్న రైతులు చేను కర్ర పసిరి మీద కోసి 17 శాతం లోపు తేమ వచ్చే విధంగా ఆరబెట్టుట వలన నూక శాతం తగ్గుతుందని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్త పట్టిసీమ సొసైటీ కార్యదర్శి రవి కుమార్ గ్రామీణ వ్యవసాయ సహాయకకురాలు సుప్రియ ధాన్యం కొనుగోలు సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే



**మౌలాలి, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని పలు డివిజన్లలో చర్లపల్లి మల్లాపూర్, హౌసింగ్ బోర్డ్ ,డివిజన్లలో హనుమాన్ జయంతి సందర్భంగా మంగళవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆంజనేయ స్వామి ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పన్నాల దేవేందర్ రెడ్డి,ప్రభుదాస్ మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు శ్రీనివాస్ రెడ్డి, మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




టీఎన్జీయూస్ యూనియన్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ ముజీబ్ ఇటు ఉద్యోగులు, ప్రజల కోసం చేస్తున్న సేవలను గుర్తించి సిక్కు సామాజిక వర్గ పెద్దలు మంగళవారం గృహకల్ప కార్యాలయంలో తల్వార్ ను ఉద్యోగుల సమక్షంలో బహుమతిగా ప్రధానం చేశారు. ఈ సందర్భంగా డా.ముజీబ్ మాట్లాడుతూ వారి ప్రేమ ఆప్యాయతకు సదా రుణపడి ఉంటానని రానున్న రోజుల్లో మరిన్ని ప్రజా సేవకై ముందుంటానని, తాను చేస్తున్న కార్యక్రమములన్ని తన తల్లిదండ్రుల ఆశీర్వాదం కుటుంబ సభ్యుల మద్దతని తెలిపారు.

*-నాంపల్లి, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):*

## హనుమాన్ దేవాలయంలో కాలేరు పూజలు



**అంబర్ పేట్, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** అంబర్ పేట నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన హనుమాన్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ పాల్గొన్నారు. నియోజకవర్గంలోని అంబర్ పేట, బాగ్ అంబర్ పేట్ నల్లకుంట కాచిగూడ, గోల్నాక డివిజన్లలోని వీరాంజనేయ స్వామి దేవాలయాల్లో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయాల వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యేను సన్మానించారు.

## మదర్ తెరిసా సేవాసదనంలో అన్నదానం



**మధిర, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** మండల పరిధిలోని ఇల్లందుల పాడు గ్రామానికి చెందిన ఆంజనేయ స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సూర్యదేవర కోటేశ్వర రావు హనుమాన్ జయంతిని పురస్కరించుకొని మదర్ తెరిసా సేవాసదనంలో ఉన్న అనాధ మానసిక వికలాంగులకు మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ వివిధ పండుగలకు పెళ్లి, పుట్టినరోజు వేడుకలను మీకు అందుబాటులో ఉన్న ఇలాంటి ఆశ్రమాలలో ఉన్న వృద్ధులకు మానసిక వికలాంగులకు. అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి అనాధలను ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చావా శివాజీ,వాసి రెడ్డి నాగేశ్వర రావు,మువ్వా రామ కృష్ణ, మువ్వా మురళి తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు పళ్ళు పాలు రొట్టెల పంపిణి



**గోకవరం, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** స్థానిక ప్రభుత్వ హాస్పటల్ వద్ద రోగులకు, గర్భిణీలకు పళ్ళు, పాలు, రొట్టెలు పంపిణి చేస్తున్నట్లు విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన వ్యవస్థాపక అధ్యక్షులు కంబాల శ్రీనివాస రావు అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొంత కాలంగా ప్రతి మంగళవారం స్థానిక ప్రభుత్వ హాస్పటల్ లో రోగులకు, గర్భిణీలకు పళ్ళు, పాలు, రొట్టెలు పంపిణి చేస్తున్నట్లు, అంతేకాకుండా గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న వారికి వైద్య ఖర్చులు నిమిత్తం ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు తెలిపారు. ఆపదలో ఉన్న వారికి ఆర్థికంగా సహాయ పడటం దేవుడు ఇచ్చిన వరం అని అన్నారు.ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, తామర్ల రాంబాబు, ఇనకోటి బాపన్న దొర,వరసాల ప్రసాద్, వల్లూరి జగన్నాధరావు శర్మ, ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ వనజ,అప్పల స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి దేవాలయంలో రాగిడి పూజలు

### హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్లు



**హైదరాబాద్, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలోని తాడుబందు శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో మల్కాజిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి దంపతులు, మల్కాజిగిరి పార్లమెంటరీ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి -రజిని దంపతులు, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సాయిజన్ శేఖర్ బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ రాము యాదవ్ మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ గౌడ్, మీర్పేట్ హౌసింగ్ బోర్డ్ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**నల్లకుంట, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** నల్లకుంట డివిజన్ లోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన హనుమాన్ జయంతి వేడుకల్లో డివిజన్ కార్పొరేటర్ వై. అమృత, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సతీమణి కావ్య కిషన్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డివిజన్ లోని ఓల్డ్ రామాలయం, న్యూ నల్లకుంట హనుమాన్ దేవాలయం, టిఆర్టి హనుమాన్ దేవాలయం, రత్నా నగర్ హనుమాన్ దేవాలయంలో వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన అన్నదానం మజ్జిగ పంపిణీ కార్యక్రమాల్లో వారు పాల్గొన్నారు.

## విజయనగర్ కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికలు



**కూకట్ పల్లి, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని విజయనగర్ కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికలు మంగళవారం నిర్వహించారు. సంఘం అధ్యక్షుడిగా సత్యనారాయణ ఉపాధ్యక్షులుగా మురళీ కృష్ణ మోహన్ లింగారెడ్డి, రఘుపతి రావు, ప్రధాన కార్యదర్శిగా స్వరూప నిర్వహక కార్యదర్శిగా హన్మంతరావు కోశాధికారిగా శ్రీనివాస్రావు సంయుక్త కార్యదర్శిగా చంద్రశేఖర్ శ్రీధర్, కిషోర్ కార్యవర్గ సభ్యులుగా శ్రీనివాస్రెడ్డి, చిన్న కొండయ్య, హన్మంతరావు, శ్రీధర్ శ్యామలరావు వినోద్ రామకోటేశ్వర్రావు, లావణ్య, గోపాల్లు ఎన్నికయ్యారు. కాలనీ అభివృద్ధికి పాటుపడతామని నూతన కార్యవర్గ అధ్యక్షులు సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతన సంఘ ప్రతినిధులను కాలనీ వాసులు అభినందించారు.

## దాహార్తిని తీరుస్తున్న గుడ్ మార్నింగ్ ఫ్రెండ్స్



**కారేపల్లి, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** కారేపల్లి మండల పరిధిలోని కారేపల్లి క్రాస్ రోడ్ లో గుడ్ మార్నింగ్ ఫ్రెండ్స్ గ్రూప్ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం పలువురి దాహార్తిని తీరుస్తుంది. గ్రూపులో ఫ్రెండ్స్ కలిసి వేసవిలో చలివేంద్రం ఏర్పాటు చేయాలని సంకల్పంతో కారేపల్లి క్రాస్ రోడ్డులో పుచ్చకాయల శ్రీనివాసరావు నివాసం ముందు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. రహదారి ప్రయాణికులు ఈ చలివేంద్రంలో చల్లటి నీటిని అందజేశారు.

## జన జాతరకు బయలు దేరిన కాంగ్రెస్ కార్యకర్తలు



**పెబ్బేరు, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లిలో జరిగిన జన జాతర భారీ బహిరంగ సభకు పెబ్బేరు మండల పరిధిలోని కాంగ్రెస్ కార్యకర్తలు మంగళవారం భారీగా బిజినపల్లిలో జరిగే రేవంత్ రెడ్డి సభకు భారీగా తరలి వెళ్లారు. పెబ్బేరు మండలంలోని రంగాపురం గ్రామంలో కాంగ్రెస్ నాయకులు బి.రాంచంద్రారెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు తరలివెళ్లారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గ్రామ అధ్యక్షులు కావలి చిన్నోడు ఉపాధ్యక్షులు దాది రాములు,ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ధారపోగు వెంకటేష్,బాపనపల్లి రమేష్, గొడుగు పెద్ద ఎల్లస్వామి మాజీ వార్డ్ మెంబర్ పెంటయ్య నాయుడు,రాంపోగు ఆంజనేయులు, గడ్డం శేఖర్, గ్రామ యూత్ అధ్యక్షులు బాపనపల్లి వీరన్న,కటికల ఎల్లస్వామి,దాది శేఖర్ తదితరులు వెళ్లారు.



గోల్నాక, నల్లకుంట డివిజన్ల లోని వివిధ దేవాలయాలు నిర్వహించిన హనుమాన్ జయంతి వేడుకలలో కార్పొరేటర్ దూసరి లావణ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోల్నాక శాంతినగర్, నల్లకుంట రత్నానగర్ లోని వీరాంజనేయ స్వామి దేవాలయాల్లో కార్పొరేటర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయాల నిర్వాహకులు కార్పొరేటర్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిఆర్ఎస్ నాయకుడు దూసరి శ్రీనివాస్ గౌడ్, దేవాలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

*-గోల్నాక, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):*

## వ్యక్తి అదృశ్యం



**అనంతగిరి, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** అయ్యన్న స్వామి అను వ్యక్తి సిద్దిపేట జిల్లా మార్కుక్ మండలానికి చెందిన వ్యక్తి అనంతగిరి మండలం పాలరం తండాకు తన జేసిబి బండితో వచ్చి తండాలో పనులు చేసుకుంటూ అనంతగిరి గ్రామంలో నివాసం వుంటున్నాడు. అదేవిదంగా పాలరం తండ వెళ్ళి తన పని ముగించుకొని అనంతగిరికి వచ్చి తన రూమ్ లో నుండి ఎటో వెళ్ళిపోయినాడని అతని భార్య కవిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అనంతగిరి ఎస్ఐ నవీన్ కుమార్ దర్యాప్తు ప్రారంభించారు.

## ఈనెల 25న.. కెసిఆర్ రోడ్డు షో

### భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్



**భువనగిరి, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ కేంద్రంలో పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఈ నెల 25వ తేదిన జరిగే మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కెసిఆర్ రోడ్డు షో ను జయప్రదం చేయాలని భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ నాయకులు, కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. మంగళవారం జిల్లా పార్టీ కార్యాలయంలో భువనగిరి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని దిశానిర్దేశం చేశారు. అనంతరం కెసిఆర్ రోడ్డు షో ఏర్పాట్లను భువనగిరి జడ్పి చైర్మన్ సందీప్ రెడ్డి, రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు పైళ్ల శేఖర్ రెడ్డి, బిక్షమయ్య గౌడ్ లతో కలిసి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ పరిశీలించారు.

## వైభవంగా పాలమాంబ అమ్మవారి జాతర



**విశాఖపట్నం, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** శ్రీ శ్రీ శ్రీ కరక చెట్టు జాతర మహోత్సవం కన్నులు పండుగగా జరిగింది. ఈ నెల 14వ తేదీన అమ్మవారి పండుగ మొదలైన నాటి నుండి పుట్ట బంగారం తేవటం అమ్మవారిని ప్రధాన ఆలయం నుండి పెద్దవాల్తరు లో గల మద్దివారి పెద్దింటికి అమ్మవారిని తీసువెళ్ళటంతో పెద్ద వాల్తేరు తొమ్మిది రోజులు ఘటాలు, నెలవేశాలు,పులివేశాలు,గరిడీలు, సాంస్కృతిక కార్యాక్రమాలు జరిగాయి. సోమవారం తోలెళ్ళు మహోత్సవంలో వివిధ వేశాలతో పాటు రథాలు, గుర్రాలుజాతరలో సందడిచేసాయి. మంగళవారం కరక చెట్టు పొలమాంబ ప్రధాన ఆలయంలో తెల్లవారి జామున రెండు గంటల నుండి భక్తులతాకిడి మొదలైంది. సుమారు లక్షా యాభై వేలమంది అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా మంచినీరు, పాలు, ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్, దేవస్థానం ఉత్సవ అధికారి శిరీష పర్యవేక్షణలో జరిగిందని ఆలయ ఇఓ కె.గాయత్రీ రెడ్డి తెలిపారు.

## వలిగొండలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్



**వలిగొండ, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** వలిగొండ పట్టణ కేంద్రంలో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి, ప్రజలకు అవగాహన కల్పిం చడానికి సాయి గణేష్ ఫంక్షన్ హాల్ నుండి అంబేద్కర్ విగ్రహంవరకు పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.ఈ సంద ర్భంగా ఏసీపీ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జర గడానికి తగుచర్యలు తీసుకుంటున్నామని, వలిగొండ మండలంలో 8 సమస్యాత్మక గ్రామాలు గుర్తించామని తగు భద్రత ఏర్పాట్లు చేస్తామని ఎలాంటి గొడవలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ప్రజలు ఓటు హక్కు వినియోగించు కునేటట్లు భద్రత కల్పిస్తా మని, సమస్యాత్మక గ్రామాలలో గల పాత నేరస్తులను గుర్తించి బైండోవర్ చేసామని, ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును విని యోగించుకోవాలని సూచించాడు. ఈ కార్య క్రమంలో చౌటుప్పల్ ఏసీపీ మధుసూదన్ రెడ్డి తో పాటు, సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై డి. మహేందర్ లాల్ స్పెషల్ ఫోర్స్ పోలీసులు, స్థానిక పోలీసులు ఫ్లాగ్ మార్చ్ లో పాల్గొన్నారు.

# వైసీపీకి బ్రహ్మారథం పడుతున్న ప్రజలు

### ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి జక్కంపూడి రాజశ్రీ



**కోరుకొండ, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** జగనన్న అభివృద్ధి సంక్షేమ పనులకు అన్ని వర్గాల ప్రజలు జేజేలు పలుకుతున్నారని రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి సతీమణి జక్కంపూడి రాజశ్రీ పేర్కొన్నారు. మంగళవారం సీతానగరం మండలం వంగలపూడి గ్రామంలో ఎన్నికల నేపథ్యంలో భాగంగా నిర్వహిస్తున్న ప్రచార కార్యక్రమంలో సంబంధిత నాయకులతో కలిసి ఇంటింటి ప్రచార కార్యక్రమంలో భాగంగా ప్రతి మహిళకు బొట్టుపెట్టి జగనన్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా జక్కంపూడి రాజశ్రీ మాట్లాడుతూ ప్రభుత్వంలో ప్రజలకు,ప్రభుత్వానికి మధ్య దళారీ వ్యవస్థ లేకుండా, అర్హత కలిగిన ప్రతి ఒక్క పేదవారికి సంక్షేమ పథకాలను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం జగనన్న ప్రభుత్వమన్నారు. గత ప్రభుత్వంలో జన్మభూమి కమిటీల చుట్టూ కాళ్ళరిగేలా తిరిగిన సంక్షేమ పథకాలు అందేవి కాదని నేడు అందుకు భిన్నంగా వాలంటీర్ల ద్వారా స్వయంగా ఇంటింటికి వచ్చి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని ప్రతి ఒక్కరు ఈ విషయాన్ని గమనించాలన్నారు. ఓట్ల కోసం ఇంటికి వచ్చే నాయకులు అప్పట్లో ఉండే వారని, ఇప్పుడు ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కరించడం కోసం ప్రతి ఇంటికీ వస్తున్నారని మన వంగలపూడి కోట్లాది రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర సంక్షేమంతో పాటు అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని మరోసారి ప్రజలు మనసారా ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు తెలిపారు.

# సిపిఎం అభ్యర్థులను గెలిపించండి

### సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య



**వలిగొండ, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** వలిగొండ మండలంలో 35 సంవత్సరాలుగా ప్రజా సమస్యల పరిష్కారమే తన ధ్యేయంగా పోరాడుతున్న ప్రజా నాయకుడు సిపిఎం భువనగిరి అభ్యర్థి జహంగీర్ ను గెలిపించాలని సిపిఎం నేతలు కోరారు. ఈ సందర్భంగా మంగళవారం మండల పరిధిలోని వర్కట్ పల్లి గ్రామంలో సిపిఎం అభ్యర్థి జహంగీర్ గెలుపును కాంక్షిస్తూ ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా ఉన్నత చదువులు చదివిన ఉద్యోగాలు వెతుక్కోకుండా వచ్చిన ఉద్యోగాలను పక్కకు పెట్టి ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా విద్యార్థి,యువజన సమస్యలతో పాటు ప్రజా సమస్యల కోసం తన జీవితాన్ని అంకితం ఇచ్చి పనిచేస్తున్న పేదలబిడ్డ జహంగీర్ ఎన్నికల్లో పార్లమెంట్ కు పోటీ చేస్తున్నారని ప్రజలందరూ నిరంతరం ప్రజల కోసం పనిచేసే పేదల అభ్యర్థి జహంగీర్ కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వామపక్ష పార్టీల పోరాట ఫలితంగా ఏర్పడిన ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ రద్దు చేసే కుట్రలు చేస్తుందన్నారు. ఈ చట్టం వల్ల పనులు లేని అనేక పేద కుటుంబాలకు ఉపాధి దొరుకుతుందని పేదల నోటికాడి ముద్దను లేకుండా చేయాలని కుట్ర చేస్తున్న బిజెపిని ఈ ఎన్నికల్లో ఓడించాలని, ఉపాధి హామీ చట్టరక్షణకై పోరాడే సిపిఎం అభ్యర్థి జహంగీర్ ను ఈ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. జహంగీర్ ఈ ప్రాంత అనేక ప్రజా సమస్యలపై పోరాటాలు నడిపారని మూసి జల కాలుష్య నివారణకై మూసి ప్రాంతంలో గోదావరి జలాల సాధనకై స్థానిక పరిశ్రమలలో స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, భూమి లేని పేదలకు భూమి పంచాలని, ఇండ్లు, ఇండ్ల స్థలాల సాధన డిమాండ్ తో అనేక ప్రజా పోరాటాలు నిర్వహించారని గుర్తు చేశారు. అందుకే ప్రజల కోసం పోరాడే అభ్యర్థిని గెలిపిస్తే నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజల కోసం పనిచేస్తారని ఈ ఎన్నికల్లో ప్రజలందరూ ఒకసారి ఆలోచించి సిపిఎం అభ్యర్థి జహంగీర్ కు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచారంలో సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి,సిపిఎం శాఖ కార్యదర్శి మెట్టు రవీందర్ రెడ్డి,సిపిఎం నాయకులు మాజీ ఉపసర్పంచ్ లు ఆకుల మారయ్య, మాడుగుల వెంకటేశం,సీనియర్ నాయకులు చేగురి నర్సింహా, సిపిఎం సహాయ కార్యదర్శి రొండి మల్లేశం, ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షుడు వేముల జ్యోతిబసు,తదితరులు పాల్గొన్నారు.

# ఆశయం ముందు ఆచరణ చిన్నది

### ఐపిఎస్ సాధించిన బుద్ధి అఖిల్ యాదవ్



**సిద్దిపేట, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** ప్రతి విద్యార్థి లక్ష్యసాధన కోసం నిరంతరం కష్టపడినప్పుడే మనం అనుకున్న లక్ష్యానికి చేరుకుంటామని, ప్రధానోపాధ్యాయులు బి విఠల్ నాయక్ అన్నారు. మంగళవారం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన స్ఫూర్తి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఢిల్లీలో 321వ ఐ పి ఎస్ శిక్షణ కొనసాగిస్తూ ఐ ఏ ఎస్ సాధించిన బుద్ధి అఖిల్ యాదవ్, స్థానిక ఎంపీడీవో వెంకటేశ్వర్లు, హాజరైనారు. ఈ సందర్భంగా అఖిల్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి ఆచరణ అత్యున్నతంగా ఉన్నప్పుడే ఏలాంటి లక్ష్యాలైన మన పట్టుదల ముందు చిన్నదైపోకతప్పదని, ఏకాగ్రతతో విద్య పట్ల శ్రద్ధవహించినప్పుడే అది ఎంత పెద్ద అడ్డంకులనైన ఎదుర్కొనే శక్తిని మీలో ఉంటుందని అన్నారు. సాధించాలనే పట్టుదల ఉంటే ప్రతి విద్యార్థి కి అసాధ్యమైనది ఏది ఉండదని అలాంటి సంకుచిత భావాలను మన మెదడు నుంచి, మన ఆలోచన నుంచి తొలగించాలని అన్నారు. మన చుట్టూ ఉండే పరిస్థితులను అవరోధాలుగా కాకుండా అవకాశాలుగా మలుచుకున్నప్పుడే ముందుకు వెళ్తామని అన్నారు. ప్రతి విద్యార్థి తన బాల్యాన్ని కోల్పోకూడదని బాల్యంలో చేసే పనులన్నీ చేయాలని, ఆడాలని, తోటి వారితో కలిసిమెలిసి ఉండి జట్టుగా కృషి చేయాలని, అప్పుడే మనలో నాయకత్వ లక్షణాలు పెరుగుతాయని అన్నారు. నేటి విద్యార్థులు తమ బాల్యాన్ని సెల్ ఫోన్ లలో బంధిస్తున్నారని, ఆటలు అంటే సెల్ ఫోన్లలో ఆడడమే అనే విధంగా మారిపోయిందని అన్నారు. సెల్ ఫోన్ నుంచి బయటపడి బయటి ప్రపంచాన్ని అవగాహన చేసుకున్నప్పుడే సరైన దృక్పథం ఏర్పడుతుందని అన్నారు. సమయాన్ని వృధా చేయకుండా సద్వినియోగం చేసుకుంటే ఉన్నత శిఖరాలను అధిరోహించడం కష్టమైన పని కాదన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థుల అభ్యున్నతిని కోరుకుంటాడని, అట్లాంటి ఉపాధ్యాయుల మార్గదర్శనంలో ముందుకు సాగాలని అన్నారు. రేపటి బౌషత్ లో విద్యార్థి, విద్యార్థినులను ఉన్నంత శిఖరాలకు అధిరోహించాలని ఆకాంక్షించడంలో భాగమే మిమ్మల్ని ప్రేమతో, ఉపాధ్యాయులు మందలిస్తారు కాని ఆ మందలింపును తప్పుపట్టి బౌషత్ ను పాడు చేసుకోకూడదని అన్నారు. ఎలాంటి స్వార్థం లేకుండా పనిచేసే ఉపాధ్యాయుల సహకారంతో ముందుకు సాగాలని, ప్రతి విద్యార్థి క్రమశిక్షణ లేకుండా సమయాన్ని సద్వినియోగం చేసుకోవడం అసాధ్యమని అన్నారు.నేటి సమాజంలో కంప్యూటర్ పై అవగాహన, ఇంగ్లీషు భాష నైపుణ్యాలు ఎంతో అవసరమని వాటిని పెంపొందించడానికి, గురువుల సహకారంతో నిరంతరం కృషి చేయాలని అన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు విఠల్ నాయక్ మాట్లాడుతూ ప్రతి మనిషి జీవితంలో నుంచి నేర్చుకోవాల్సిన ఆదర్శమైన లక్షణాలు ఎన్నో ఉంటాయని, అలాంటివాటిలో మనలో ఒకడిగా ఉన్న, మన గడ్డ మట్టి మనిషి అఖిల్ యాదవ్ జీవితాన్ని ఆదర్శంగా ప్రతి విద్యార్థి, విద్యార్థినిలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రఘువర్ధన్ రెడ్డి, హారతి, రామస్వామి, మహేందర్ రెడ్డి, శ్రీనివాస్, కనకయ్య, బాల మల్లయ్య, సత్యలక్ష్మి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పంట నష్టంపై నివేదిక అందించాలి

### ప్రభావిత ప్రాంతాల్లో కూనంనేని విస్తృత పర్యటన



**కొత్తగూడెం, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** కొత్తగూడెం పట్టణం పరిధిలోని వర్ష ప్రాభావిత ప్రాంతాల్లో స్థానిక శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు రెండో రోజైన మంగళవారం విస్తృతంగా పర్యటించారు. గాజులరాజం బస్తి, బూడిదగడ్డ, కూలీలైన్, హనుమాన్ బస్తిల్లో ఈదురుగాలలు, వడగండ్ల వానతో దెబ్బ తిన్న ఇండ్లను పరిశీలించి జరిగిన నష్టాన్ని బాధితులను అడిగి తెలుసుకున్నారు. పలు ప్రాంతాల్లో విద్యుత్ శాఖ చేపట్టిన విద్యుత్ స్తంబాలు, విద్యుత్ లైన్ల ఏర్పాటు పనులను పరిశీలించారు. నిర్విరామంగా పనులు కొనసాగించి విద్యుత్ సరఫరాను సత్వరమే పునరుద్దరించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ఇటీవల కురిసిన వడగండ్ల వాన, ఈదురుగాలులతో తీవ్ర నష్టం వాటిల్లిందని, పేదల ఇండ్లు, గుడిసెలు నెలమట్టమై నిరాశ్రయులుగా మారారని, వీరికి పునరావాసం కల్పించడంతోపాటు పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇండ్లు కోల్పోయిన పేదలకు ప్రభుత్వం ఇందిరమ్మ గృహాల మంజూరులో తొలి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. గాజులరాజం బస్తిలో ఇంటి రేకు మీదపడి గాయాలపాలైన దేవమ్మను పరామర్శించారు. జిల్లా వ్యాప్తంగా 278 విద్యుత్ స్తంబాలు కూలిపోయాయని, 48 ట్రాన్స్ ఫార్మర్లు దెబ్బతున్నాయని అధికారులు ప్రకటించారని, వీటి పునరుద్ధరణ దాదాపుగా పూర్తి కావచ్చిందని తెలిపారు. మంగళవారం సాయంత్రంలోపు సాధారణ పరిస్థితులకు తీసుకొచ్చే విధంగా విద్యుత్ శాఖ శ్రమించాలని కోరారు. ఈదురు గాలులతో మామిడి రైతులు తీవ్రంగా నష్ట పోయారని, అదేవిదంగా దాల్వ వరి సాగుచేసిన రైతులకు నష్టం వాటిల్లిందని, ఈ నష్టంపై వ్యవసాయ శాఖ అధికారులు సర్వే చేపట్టి జరిగిన నష్టాన్ని ప్రభుత్వానికి నివేదిక రూపంలో అందించడం ద్వారా నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించే విధంగా కృషి చేయాలన్నారు. కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా ఉన్నారు.



పీర్జాదిగూడ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దర్గా దయాకర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా టీపీసీసీ ఉపాధ్యక్షులు మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు తుంగతుర్తి రవి, డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్, లీగల్ సెల్ అధ్యక్షులు వంగేటి ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు అమర్ సింగ్, బీంరెడ్డి నవీన్ రెడ్డి, నాయకులు అంజిరెడ్డి చంద్రారెడ్డి, గుర్రాల వెంకటేష్, రంజిత్ రెడ్డి, సక్రు నాయక్ దేశవోణి శ్రీనివాస్ గౌడ్, పాశం రాజు శరత్ గౌడ్ తదితరులు హాజరై పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

*-పీర్జాదిగూడ, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):*

## ఓటర్ల చైతన్యంపై అవగాహన




**విశాఖపట్నం, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సి బి సి) ఆధ్వర్యంలో మంగళవారం విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ఓటర్ల అవగాహన సదస్సుకు విశేష స్పందన లభించింది. ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో సిబిసి ఏపీ రాష్ట్ర అదనపు డైరెక్టర్ జనరల్ రాజేంద్ర చౌదరి అతిథిగా పాల్గొన్నారు. ఎన్నికల ప్రక్రియలో అందరూ భాగం పంచుకోవాలని కోరారు.

## పాలకుర్తిలో వాహన తనిఖీలు



**పాలకుర్తి, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా వరంగల్ సిపి అంబర్ కిషోర్ ఝూ ఆదేశాల మేరకు పాలకుర్తి మండల కేంద్రంలో పాలకుర్తి సీఐ మహేందర్ రెడ్డి, ఎస్సై సాయి ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు నిర్వహించారు. రిజిస్ట్రేషన్ నంబర్లు లేని వాహనాలను నడుపుతున్నందుకు రెండు ట్రాక్టర్లు ఒక మోటారు సైకిల్ ను స్వాధీనం చేసుకున్నారు.

## గోకవరంలో చలివేంద్రం ఏర్పాటు




**గోకవరం, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** వేసవి ఎండలలో ప్రజల దాహార్థిని తీర్చడానికి చల్లని మంచి నీటి చలివెంద్రాలను గోకవరం గ్రామంలో పలు ప్రాంతాలలో ఏర్పాటు చేసినట్లు విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాస రావు అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండల తీవ్రత అధికమవ్వడంతో గోకవరం గ్రామంలో ఎల్ఐసి కార్యలయం, దేవిచౌక్, పోలీస్ స్టేషన్, ప్రభుత్వ హాస్పటల్,లారీ యూనియన్ అఫీస్,శ్రీ పర్వత వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి ఆలయం, తంటి కొండ రోడ్ లో ఉన్న సీఎండీ కె ఎస్ పి వి పిన్స్ లే అవుట్, దేవీపట్నం మండలంలోని ఇందుకూరు గ్రామంలో శ్రీ వన దుర్గా దేవి ఆలయం వద్ద చలివేంద్రాలను ఏర్పాటు చేసి ప్రతి రోజు చల్లని మంచి నీరుని ప్రజలకు అందిస్తున్నట్లు తెలిపారు.ప్రస్తుత కాలం లో నీటి ఎద్దడి ఎక్కువ ఉండటం వలన నీటిని వృధా చెయ్యవద్దని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, తామర్ల రాంబాబు, ఇనకోటి బాపన్న దొర, వరసాల ప్రసాద్, వల్లూరి జగన్నాధరావు శర్మ తదితరులు పాల్గొన్నారు.

## వాహన తనిఖీలో నగదు పట్టివేత

### ఎస్సై టి.సత్యనారాయణ



**ధర్మపురి, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** పార్లమెంట్ ఎలక్షన్ లో భాగంగా ధర్మారం మండలంలోని జక్కన్న పల్లి వద్ద ఎస్సై టి.సత్యనారాయణఆధ్వర్యంలో వాహనముల తనిఖీలు నిర్వహించారు. వాహన తనిఖీచేయగా దొమ్మట రాములు వద్ద ఇలాంటి ద్రోహుత్రాలు లేనందున 98,500 రూపాయలు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న డబ్బులను ఫ్లైయింగ్ స్కాడ్ టీం డాక్టర్ కిషోర్ కు అప్పగించారు.మరో వాహనం అశోక్ లేలాండ్ తనిఖీ చేయగా మాచర్ల అంజయ్య మాచర్ల సునీల్ వాహనంలో ఐదు ఆవులను బలవంతంగా తీసుకెళ్తుండగా ఎస్సై పట్టుకున్నారు. ఆవులకు ఏలాంటి ఆహారం పెట్టకుండా రాజారాంపల్లి మార్కెట్ నుండి కరీంనగర్లో వధించడానికి తీసుకెళ్తున్నారు.ఆవులను గోసాలకు అప్పగించారు. వారిద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై టి.సత్యనారాయణ తెలిపారు. డబ్బులు తీసుకు వెళ్ళే ప్రజలు సరియైన పత్రాలు వెంట తీసుకెళ్లాలని ఎస్సై తెలిపారు.



సంగారెడ్డి జిల్లా కొత్తపల్లిలో హనుమాన్ జయంతి సందర్భంగా హనుమాన్ భక్తులు మాల ధరించి 41 రోజులు చేపట్టిన ఉపవాస దీక్షను విరమించారు. ఉపవాస దీక్షలు ముగించుకొ ని ఇరుముడులతో కొండగట్టుకు హనుమాన్ శోభ యాత్ర చేపట్టారు. హనుమాన్ టెంపుల్ దగ్గర అన్నదానం చేశారు.

-కంగ్టి, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):

## కిండర్ గార్డెన్ లో గ్రాడ్యుయేషన్ డే




**ధర్మపురి, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ధర్మారం మండలం కొత్తూరు గ్రామంలోని విద్యా భారతి ఉన్నత పాఠశాలలో మంగళవారం కిండర్ గార్టెన్ గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. నర్సరీ, ఎల్.కె.జి,యూకేజీ చిన్నారులకు విద్యా సంవత్సరం ముగింపు సందర్భంగా ఈ వేడుక నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ గోనె లక్ష్మీనారాయణ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవి సెలవుల్లో పిల్లలు సమయం వృధా చేయకుండా నైపుణ్యం అందించే కథా పుస్తకాలు చదువుకోవాలని చెప్పారు. విద్యార్థులు సెల్ ఫోన్లు వాడటం, టీవీలు చూడటం తగ్గించి శరీరానికి వ్యాయామం అందించే ఆటలపై దృష్టి సారించాలని గోనె లక్ష్మీనారాయణ సూచించారు.

## ఆదర్శ రైతుకు సన్మానం



**కరీంనగర్, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** కరీంనగర్ జిల్లాలో గంగాధర మండలం మల్లాపూర్ కి చెందిన ఆదర్శ రైతు అవార్డు గ్రహీత పడితపల్లి మల్లేశం ను బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి సన్మానించి అభినందించారు.సాటి రైతులకు సాగు మెలుకువలు నేర్పించాలని రసాయన రహిత వ్యవసాయం విస్తృత పరచాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

## బిజెపిలోకి చేరికల పర్వం

### బిజెపి ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి



**తాండూరు, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** నరేంద్ర మోడీ పాలనను ఆకర్షితులై వివిధ పార్టీల రాజకీయ నాయకులు, కార్యకర్తలు బిజెపి పార్టీలో చేరుతున్నారని చేవెళ్ల నియోజకవర్గం బిజెపి ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి వెల్లడించారు. తాండూరు పట్టణ కేంద్రం నుండి, బషీరాబాద్ మండల పరిధిలో నుండి వివిధ గ్రామాల మాజీ సర్పంచ్లు, వివిధ పార్టీల నాయకులు బిజెపి ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి సమక్షంలో బిజెపి పార్టీ సీనియర్ నాయకులు రాజ్ కుమార్ కుల్కర్ణి ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో చేరారు. చేవెళ్ల నియోజకవర్గం బిజెపి ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి బిజెపిలో చేరేవారికి బిజెపి కండువా కప్పి పార్టీలో ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇకనుండి బిజెపి పార్టీలో అధిక సంఖ్యలో వివిధ పార్టీల నాయకులు చేరుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేత మహమ్మద్ గౌస్ మృతి



**అంబర్ పేట, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, సంఘ సేవకుడు మహమ్మద్ గౌస్ మంగళవారం సాయంత్రం సాయంత్రం స్వర్గస్తులయ్యారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మహ్మద్ గౌస్ కాచిగూడ సిసి ష్రాఫ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. బుధవారం మధ్యాహ్నం ఒంటిగంటకు జోహార్ నమాజ్ సందర్భంగా ఆయన అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు. మహమ్మద్ గౌస్ మృతికి వివిధ పార్టీల నాయకులు, జర్నలిస్టులు ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

# హనుమాన్ జయంతిలో పాల్గొన్న ఎమ్మెల్యే



**భువనగిరి, ఏప్రిల్ 23(నిఘా న్యూస్):** భువనగిరి పట్టణంలో హనుమాన్ జయంతి కార్యక్రమానికి విచ్చేసిన కుంభం అనిల్ కుమార్ రెడ్డి భువనగిరి ఎమ్మెల్యేకు స్వాగతం హనుమాన్ జయంతి సందర్భంగా భువనగిరి పట్టణంలో ర్యాలీ పాల్గొన్న భువనగిరి స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అలాగే పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి, కుంభం కీర్తి రెడ్డి హనుమాన్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. మంగళవారం అంజనాద్రి దేవాలయంలో పూజలు నిర్వహించి హనుమాన్ జయంతి కార్యక్రమం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి జనరల్ సెక్రెటరీ పొత్నాక ప్రమోద్ కుమార్ అలాగే మున్సిపల్ చైర్మన్ వెంకటేశ్వర్లు మాజీ చైర్మన్ బర్రె జహంగీర్ భువనగిరి మండల్ ఎంపీపీ రాసాల నిర్మల సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్ జిల్లా అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ బర్రె నరేష్ బిస్కుంట్ల సత్యనారాయణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి పుట్ట గిరీష్ మున్సిపల్ మాజీ కో ఆప్షన్ నెంబర్ ముల్తానుషా కౌన్సిలర్ ఈరపాక నరసింహ కరెంకొండ వెంకటేష్, కృష్ణ యాదవ్ జిట్ట వేణుగోపాల్ రెడ్డి వెంకటేష్ ఓబీసీ సెల్ రాష్ట్ర కన్వీనర్ బెండ శ్రీకాంత్ పోకల యాదగిరి సురేష్ యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పడగల ప్రదీప్ గ్యాస్ చిన్న హీరకర్ రమేష్ నరాల జంగయ్య సోమ రవీందర్ రెడ్డిఎన్ ఎస్ యు ఐ చందు గణేష్ పాల్గొన్నారు.

# ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ డే సెలబ్రేషన్స్

### ప్రిన్సిపల్ ప్రో.వి.విజయలక్ష్మి



**గంభీరావుపేట, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వి. విజయలక్ష్మి అధ్యక్షతన డిపార్ట్మెంట్ ఆఫ్ ఇంగ్లీష్ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ డే సెలబ్రేషన్స్ నిర్వహించారు. ఇన్చార్జ్ ఆఫ్ ద డిపార్ట్మెంట్ ఆఫ్ ఇంగ్లీష్, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ ఇంగ్లీష్ ఐక్యూ ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ యెలగొండ ఆంజనేయులు ప్రపంచ మహాకవి విలియం షేక్స్పియర్ గురించి, అతను రాసినటువంటి నవలలు, డ్రామా, పోయెట్రీ, సానెట్స్, ఫిక్షన్ తదితర విషయాలపై వివరించారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి.విజయలక్ష్మి విద్యార్థులను ఉద్దేశించి షేక్స్పియర్ ఓ మహా కవి అని, తనను ఆదర్శంగా తీసుకుని మహోన్నత వ్యక్తులుగా ఎదగాలని, మారుతున్న కాలానికి అనుగుణంగా మీ ఆలోచనలను అత్యద్భుతంగా తీర్చిదిద్దుకుంటూ, మీకంటూ ఒక ప్రత్యేకతను ఈ ప్రపంచంలో నలుమూలల చాటాలని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. షేక్స్పియర్ పై పి పి టి ప్రజెంటేషన్ విద్యార్థులందరినీ అత్యద్భుతంగా ఆకట్టుకొని ఆలోచింప చేసే విధంగా జి.చక్రధర్ బి.అనిల్ మొదటి సంవత్సరం బి ఎస్ సి (ఎంపీ సి ఎస్) విద్యార్థులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపల్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఇంగ్లీష్ అద్యాపకులు వారిని అభినందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పిట్ల దాసు అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ తెలుగు, టి రజిత లెక్చరర్ ఇన్ ఇంగ్లీష్, డాక్టర్ జె. శ్రవణ్ కుమార్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ మ్యాథమెటిక్స్, శ్రీ పాక ధర్మపురి అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ పొలిటికల్ సైన్స్, బి. శ్రీవల్లి లెక్చరర్ ఇన్ బోటనీ, వి. వాణి అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ కెమిస్ట్రీ, బి.శ్రీనివాస్ లెక్చరర్ ఇన్ ఎకనమిక్స్, కృష్ణ ప్రసాద్ లెక్చరర్ ఇన్ కంప్యూటర్ సైన్స్, శైలజ లెక్చరర్ ఇన్ కంప్యూటర్ సైన్స్, రాజేష్ లెక్చరర్ ఇన్ కంప్యూటర్ సైన్స్, డి.విజయ్ లెక్చరర్ ఇన్ హిస్టరీ, తదితర అధ్యాపక విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నుండి బిజెపిలో చేరికలు



**పాలకుర్తి, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** భరత దేశం అభివృద్ధి ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపికి సాధ్యమని భావించి బిజెపి జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంత రెడ్డి సమక్షంలో మండలంలోని శాతాపురం మాజీ సర్పంచ్ వేల్పుల లక్ష్మి దేవరాజ్, తిరుమలగిరి గ్రామానికి చెందిన తొర్రూర్ సొసైటీ డైరెక్టర్ ఈర్ల రాజు ఆధ్వర్యంలో మండలంలోని శాతాపురం, తిరుమలగిరి, ఈరవెన్ను గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ కార్యకర్తలు, ముఖ్య నాయకులు బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి మహేందర్, మండల అధ్యక్షుడు దుంపల సంపత్ నాయకత్వంలో బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా దశమంత రెడ్డి మాట్లాడుతూ గత 10 ఏళ్లలో భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని తెలిపారు. తెలంగాణలో ప్రతి పల్లె కేంద్ర ప్రభుత్వం నిధులతోనే అభివృద్ధి చెందాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలే నరేంద్ర మోడీని మూడవసారి ప్రధానమంత్రిగా చేసేందుకు దోహదపడుతున్నాయని తెలిపారు.ఈ సందర్భంగా శాతాపురం వేల్పుల దేవరాజు, తొర్రూరు సొసైటీ డైరెక్టర్ ఈర్ల రాజులు మాట్లాడుతూ పాలకుర్తి మండలంలో బిజెపి పార్టీని పటిష్టం చేసి, రాబోవు పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి సత్తా చాటుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల మాజీ అధ్యక్షుడు కమ్మగాని శ్రీకాంత్ గౌడ్, మండల మాజీ కార్యదర్శి కడుదుల నిరంజన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు పబ్బ సంతోష్, పార్టీ లో చేరిన వారిలో సోమాజీ,వెంకట్ రెడ్డి,ముస్కు మల్లారెడ్డి, బక్క నవీన్ ప్రశాంత్, భూక్య బాలు తదితరులు ఉన్నారు.

# ఇష్టంగా చదివినప్పుడే ఉత్తమ ఫలితాలు




### జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మంగ్యా నాయక్

**మణికొండ, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** విద్యార్థులు కష్టపడి ఇష్టంగా చదువుకున్నప్పుడే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని మణికొండ మండల పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడుల మంగ్యా నాయక్ అన్నారు.పాఠశాలలో 2023-24 విద్యా సంవత్సరానికి గాను ఉత్తమ ఫలితాలు సాధించిన 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు పేదింటి విద్యార్థులు విద్యలో ప్రతిభచాటడంతో వారికి ప్రొగ్రెస్ కార్డ్స్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రోత్సహించాలన్నారు. ఉన్నత చవులుకై మెలకువలు నేర్పించి ఉన్నతమైన విద్యను అందించే లక్ష్యంగా ఉపాధ్యాయులు పని చేస్తున్నారన్నారు.టీచ్ ఫర్ ఇండియా ఎన్జీవో సంస్థ ప్రతి రెండు సంవత్సరాలకు పాఠశాలకు ముగ్గురు ఉపాధ్యాయులను కేటాయించి విద్యార్థులకు బోధన కల్పిస్తున్నారన్నారు. ఇందుకు గాను రెండు సంవత్సరాల కాలం ముగియడంతో ఎన్జీవో బోధనకులు వర్షారాణి,అనురాధ, ప్రేమ్కుమార్లను పాఠశాల తరపున ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. 2024-25 విద్యా సంవత్సరానికి గాను మణికొండ మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా నర్సరీ,ఎల్కేజీ, యూకేజీ తరగతులను విద్యాశాఖ మంజూరు చేసిందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల జిల్లా స్కూల్ ఆఫీసర్ (ఎస్వో) మహ్మద్ నజీర్,మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గడువులోగా యూనిఫాం క్లాత్ అందించాలి

### కలెక్టర్ అనురాగ్ జయంతి



**సిరిసిల్ల, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** నిర్దేశిత గడువులోగా స్కూల్ యూనిఫాం క్లాత్ అందించాలని కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. తంగళ్లపల్లి మండలంలోని టెక్స్ టైల్ పార్కులో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు కుట్టించే స్కూల్ యూనిఫాం క్లాత్ ఉత్పత్తి చేసే వస్త్ర పరిశ్రమలో కలెక్టర్ అనురాగ్ జయంతి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా దారం నుంచి మొదలుకొని బట్ట ఉత్పత్తి వరకూ వివిధ దశలు క్షుణ్ణంగా పరిశీలించారు. బట్ట తయారీని క్షేత్ర స్థాయిలో పరిశీలించి, నాణ్యతను తెలుసుకున్నారు. కార్మికులతో మాట్లాడి తయారీ పై మరిన్ని వివరాలు తెలుసుకొని, అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనల మేరకు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ స్కూల్ యూనిఫాం క్లాత్ ఉత్పత్తి చేయాలని సూచించారు. గడువులోగా క్లాత్ ను కట్టించేందుకు అందించాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లలో చదివే విద్యార్థులకు మొత్తం 1,15,816 యూనిఫాంలు కుట్టించనున్నారు. మహిళా సంఘాల బాధ్యులు 768 మందికి ఉపాధి లభించనుంది. ఇక్కడ టెక్స్టైల్ ఆర్డీడీ అశోక్ రావు, ఏడీ సాగర్, డీఆర్డీఓ శేషాద్రి, డీఈఓ రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి అభ్యర్థి బూర నామినేషన్ దాఖలు



**భువనగిరి, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ కేంద్రంలో బిజెపి పార్టీ పార్లమెంటు సభ్యుడు ఎంపీ అభ్యర్థి బుర్ర నర్సయ్య గౌడ్ నామినేషన్ దాఖలు కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర విదేశాంగ వ్యవహారాల శాఖ మంత్రి సుబ్రహ్మణ్యం జయ శంకర్ రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్, బిజెపి అసెంబ్లీ ఫ్లోర్ లీడర్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని దివాలా తీయించిన వైసీపీ

### మల్లవరం ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేసి రైతులకు నీరందిస్తా: జ్యోతుల నెహ్రూ



**గోకవరం, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** గోకవరం మండలం శివరామపట్నం, మల్లవరం గ్రామాల్లో చైతన్య రథంపై జగ్గంపేట నియోజకవర్గం టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి జ్యోతుల నెహ్రూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నెహ్రూ కు ప్రజలు బ్రమరాదం పడుతూ అడుగడుగునా జన జననీ రాజనాల పలుకుతూ మహిళలు మంగళహారతి అందించారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ నేను మాటల మనిషిని కాదని పని చేసి చూపించే వ్యక్తిని నన్ను గెలిపించండి మల్లవరం ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేసి రైతులకు నీరు అందిస్తానని అన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో అన్ని వర్గాల ఆదరణతో బీజేపీ, జనసేన, టీడీపీ కూటమి అధికారం చేజిక్కించుకోబోతుందని అవినీతి, అరాచక ప్రభుత్వానికి నూకలు చెల్లాయన్నారు. ప్రజా ప్రభుత్వం రానున్నదని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని దివాలా తీయించిన వైసీపీ ప్రభుత్వం ప్రజా సునామీలో కొట్టుకుపోవడం తథ్యమన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## పెబ్బేరులో హనుమాన్ జయంతి వేడుకలు



**పెబ్బేరు, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** పెబ్బేరు మునిసిపాలిటీ పరిధిలోని చెలిమిల్ల లోగల శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం లో కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం హనుమాన్ విజయోత్సవం సందర్భంగా వేణుగోపాలస్వామి దేవాలయం నందు నూతనంగా తేబడిన ఆంజనేయస్వామి విగ్రహానికి పూజాకార్యక్రమం నిర్వహించబడినది. అనంతరం అక్కడినుండి క్రిష్ణా జలాల కలుషాలతో భక్తులు,మహిళలతో ఊరేగింపుగా భజన సంకీర్తనలతో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయానికి చేరుకొని ఆంజనేయ విగ్రహనికి విశేష అభిషేక సహస్త నాగవల్లి అర్చనతో మహానీరాజనంతో పూజాకార్యక్రమం, అనంతరం అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. సాయంకాల సమయమున ఆంజనేయ స్వామి విగ్రహ శోభాయాత్రలో భక్త జనంతో భజనపరులు కోలాటాలతో ఊరేగుంపు కార్యక్రమం నిర్వహించారు.ఇట్టి శోభయాత్రలో గ్రామ యువత,వివిధ యువజన సంఘాలు,మహిళా సంఘాలు,గ్రామ పెద్దలు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని హనుమాన్ విజయోత్సవాన్ని దిగ్విజయంగా ముగించారు.

## బాబ్లీ కేసుకు హాజరైన నేతలు



**పెద్దపల్లి, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** బాబ్లీ కేసు కు హాజరైన ఎమ్మెల్యేవిజయ రమణారావు మహారాష్ట్రలోని బాబ్లీ నదిపై అప్పట్లో చంద్రబాబు నాయుడు హయాంలో జరిగిన నిరసన సందర్భంగా జరిగిన అల్లర్లలో ఎమ్మెల్యే విజయరమణరావు పై కేస్ అయింది. ఏ తీసు సందర్భంగా మంగళవారం బిలోలిలోని సెషన్స్ కోర్టులో బాబ్లీ కేసు విచారణకు హాజరవడం జరిగింది. ఇదే కేసు విషయంలో కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాజీ ఎమ్మెల్యేలు హనుమంతు షిండే కే ఎన్ రత్నములు హాజరయ్యారు.

## వైసీపీలో చేరిన వాడపాలెం నేతలు



**కొత్తపేట, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం కొత్తపేట మండలం వాడపాలెం గ్రామం నుండి పచ్చిపులుసు నాగపండు,పచ్చిపులుసు బాబీ గుప్తా, పడాల రాజు,పడాల సత్యనారాయణ, లంక భూషణం, గుబ్బల ఏడుకొండలు, పప్పుల సూరిబాబు,ములగలేటి జగన్, కొత్తపేట నియోజకవర్గ వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చిర్ల జగ్గిరెడ్డి సమక్షంలో వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచుకున్నారు. పార్టీలో చేరిన వారికి చిర్ల జగ్గిరెడ్డి వైసీపీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

## 10 వ తరగతిలో అక్షర విజయ భేరి




**విశాఖపట్నం, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** విశాఖపట్నం ఇసుకతోటలో గల అక్షర ఇంగ్లీష్ మీడియం స్కూల్ 10 వ తరగతి ఫలితాలలో విజయ భేరి ఎగరేసింది. 100 శాతం ఉత్తీర్ణత సాధించి పెద్ద పెద్ద పాఠశాల లకు పోటీ గా నిలిచింది. పాఠశాల డైరెక్టర్ కే వి ఆర్ అప్పారావు మాట్లాడుతూ విద్యార్థుల విజయం మా పాఠశాల విజయంగా మా అందరికీ సంతోషం ఇస్తుంది అన్నారు. 571 మార్కులతో స్కూల్ 1 వ ర్యాంక్ సాధించిన జి ఆషా లత ను అభినందించి స్వీట్స్ తినిపించి సంబరాలు చేసుకున్నామని, మిగతా ఉత్తీర్ణత సాధించిన వారిని అభినదించమని పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సంబరాలలో డైరెక్టర్ లు సదాశివం, వెంకట్, నరేష్, ప్రిన్సిపాల్ సునీత, పాఠశాల సిబ్బంది విద్యార్థులు వారి తల్లితండ్రులు పాల్గొన్నారు.

## నా కూతురు కడిగిన ముత్యం



**హైదరాబాద్, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** ఢిల్లీ లిక్కర్ స్కాంపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్పందించారు. 'లిక్కర్ స్కాం బోగస్. అది నరేంద్ర మోదీ సృష్టి. లిక్కర్ పాలసీ అనేది ఢిల్లీ ప్రభుత్వాని కి సంబంధించింది. అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు పాలసీ ఉంటుంది. నా కూతురికి దీనితో ఏ సంబంధం లేదు. ఆమె కడిగిన ముత్యంలా బయటికి వస్తుంది. ఆమెను విట్నెస్ కింద విచారించారు. ఇప్పుడు అపరాధి అంటున్నారు. ఈ స్కీంలో ఒక్క రూపాయి కూడా రికవరీ లేదు' అని కేసీఆర్ అన్నారు.

## స్పీకర్ పై ఈసీకి ఫిర్యాదు



**హైదరాబాద్, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై బీజేపీ నేతలు ఈసీకి ఫిర్యాదు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా చేవెళ్ల లోకసభ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డికి ఓటు వేయాలని కోరారని తెలిపారు. అందుకు సంబంధించిన ఆడియో, వీడియో రికార్డ్ ను సీఈవో వికాస్ రాజ్ కు అందించారు.

# మధ్యతరహా పరిశ్రమలకు.. అండగా ది మాస్ డిజైన్స్






**కరీంనగర్, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** తెలంగాణలో ఉన్న గూగుల్ సర్టిఫైడ్ వెబ్ డెవలపర్ క్రాంతి కుమార్ ముక్కెర తన సంస్థ ది మాస్ డిజైన్స్‌తో డిజిటల్ డిజిటల్ యుగంలో అద్భుతాలు సృష్టిస్తున్నారు. వ్యాపారాలు బలమైన ఆన్‌లైన్ ఉనికిని స్థాపించడంలో సహాయపడటానికి సమగ్రమైన సేవలను అందిస్తాయి. క్రాంతి కుమార్ వ్యవస్థాపక ప్రయాణం అభినందనీయం. అతను డిజిటల్ డొమైన్‌లో నమ్మకమైన సర్వీస్ ప్రొవైడర్‌గా తన స్థానాన్ని పదిలపరుచుకుంటూ భారతదేశం అంతటా 100 మంది క్లయింట్‌లకు విజయవంతంగా సేవలు అందించాడు. అతని నైపుణ్యం, నాణ్యత పట్ల నిబద్ధత నేటి డిజిటల్ యుగంలో అభివృద్ధి చెందాలని కోరుకునే అనేక వ్యాపారాల విశ్వాసాన్ని పొందాయి. డిజిటల్ సేవల్లో చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధికి సహకారం అందించాలన్న దృక్పథంతో స్థాపించబడిన ది మాస్ డిజైన్స్ నేటి డిజిటల్ యుగంలో వ్యాపారాల విభిన్న అవసరాలకు అనుగుణంగా రూపొందించబడిన అనేక రకాల పరిష్కారాలను అందిస్తుంది. వెబ్సైట్ డిజైన్ డెవలప్మెంట్ నుండి అత్యాధునిక ఆండ్రాయిడ్ యాప్ డెవలప్మెంట్ వరకు, ఆకట్టుకునే వ్యాపార బ్రాండింగ్ వ్యూహాలను రూపొందించడం నుండి యూట్యూబ్ ఛానెల్ ప్రమోషన్లు డిజిటల్ మార్కెటింగ్ ద్వారా ఆన్లైన్ ఉనికిని విస్తరించడం వరకు, క్రాంతి కుమార్ కంపెనీ "ది మాస్ డిజైన్స్" అన్ని విషయాలకు వన్-స్టాప్ డెస్టినేషన్.దిమాస్ డిజైన్స్ విజయవంతమైన కొత్త శిఖరాలను అధిరోహించడం కొనసాగిస్తున్నందున, క్రాంతి కుమార్ ఎప్పటికప్పుడు అభివృద్ధి చెందుతున్న డిజిటల్ ల్యాండ్‌స్కేప్‌లో అభివృద్ధి చెందడానికి అవసరమైన సాధనాలు, వ్యూహాలు అంతర్దృష్టి తో వ్యాపారాలను బలోపేతం చేసే తన మిషన్‌లో స్థిరంగా ఉన్నారు. ప్రతి ప్రాజెక్ట్‌తో, ప్రతి సహకారంతో, ది మాస్ డిజైన్స్ శ్రేష్ఠత, ఆవిష్కరణ క్లయింట్ విజయానికి అచంచలమైన అంకితభావానికి దాని నిబద్ధతను పునరుద్ఘాటిస్తుంది. క్రాంతి కుమార్ ముక్కెర మరియు ది మాస్ డిజైన్స్ కేవలం సర్వీస్ ప్రొవైడర్ మాత్రమే కాదు, వారు డిజిటల్ విజయ కథల రూపశిల్పులు. ఆవిష్కరణలు మరియు అసాధారణమైన సేవల పట్ల వారి అచంచలమైన అంకితభావంతో, ఎప్పటికప్పుడు అభివృద్ధి చెందుతున్న డిజిటల్ యుగంలో వ్యాపారాలను కొత్త శిఖరాలకు నడిపించడానికి వారు సిద్ధంగా ఉన్నారు.

# ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి





### బండ్లగూడ జాగీరు మున్సిపల్ కమీషనర్ బి.శరత్‌చంద్ర

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రజలంతా తప్పనిసరిగా ఉపయోగించుకోవాల్సిన బాధ్యత ఉందని సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోల్ పార్టిసిపేషన్(స్వీప్) నోడల్ అధికారి, బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర అన్నారు.పార్లమెంట్ ఎలక్షన్%-%2024 స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఐ ఓటు ఫర్ ష్యూర్ అనే థీమ్‌తో మంగళవారం నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని కమ్యూనిటీ హాల్‌లో ఎస్‌హెచ్‌జీ సభ్యులకు ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలందరూ మీరు, మీ కుటుంబ సభ్యులు ఓటు వేయడం మాత్రమే కాకుండా మీ చుట్టు పక్కల వాళ్లు, కాలనీ వాళ్లు అందరూ ఓటు హక్కును వినియోగించుకునేలా వారికి అవగాహన కల్పించాలన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఓటింగ్ శాతాన్ని గతంలో కంటే మెరుగ్గా అయ్యేట్లు చూడాలని, నూతన ఓటర్లను చైతన్యవంతం చేయాలని,ప్రలోభాలకు గురి కాకుండా తమ ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకోవాలన్నారు.అందరిచే ఓటరు ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో నార్సింగి మున్సిపల్ కమీషనర్ టి.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నరేష్,ఏడిఎంసీ ఉమేష్, టీఎంసీ స్వామి, ఆర్‌పీఆలు,అధిక సంఖ్యలో ఎస్‌హెచ్‌జీ మహిళలు పాల్గొన్నారు.

# పయనీర్ కంపెనీ క్షేత్ర ప్రదర్శన




**వలిగొండ, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని లింగరాజు పల్లి గ్రామంలో కోర్టేవా అగ్రి సైన్స్ వారి ఆధ్వర్యంలో రైతులకు పయనీర్ హైబ్రిడ్ 27 పి37 వరి విత్తనాలపై క్షేత్ర ప్రదర్శన నిర్వహించడం జరిగింది, పయనీర్ కంపెనీ టి ఎస్ ఎం రవళి మాట్లాడుతూ ఎకరానికి 6 కిలోల విత్తనాలు వాడుకొని సాగులో మెలకువలు పాటిస్తూ అధిక దిగుబడులు సాధించవచ్చు అని, పయనీర్ 27 పి 37 ప్రతి వాతావరణం పరిస్థితులను తట్టుకొని పొడవాటు గొలుసులోని ప్రతి ఒక్క గింజ కూడా పాలు పోసుకొని తాలు లేకుండా ప్రకాశవంతమైన దాన్యం వస్తుంది.పయనీర్ వరిని ముసినది నీటి బోరుబావుల కింద ఆయన సాగు చేసుకుని అధిక దిగుబడులు సాధించవచ్చని అన్నారు. స్థానిక రైతులు మాట్లాడుతూ పయనీర్ 27 పి37 వరి అధిక దిగుబడి వస్తుందని మిగతా కంపెనీలతో పోల్చుకుంటే పొలంలో పిలకలు ఎక్కువగా వచ్చి ధాన్యం కూడా మార్కెట్లో అమ్ముకోవడానికి అనువుగా ఉందని ఇతర రకాలతో పోల్చినప్పుడు పిలక శాతం అధికంగా ఉందని వడ్లు కూడా బరువు వస్తున్నాయని అన్నారు. పయనీర్ విత్తనాలు వాడిన రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పయనీర్ కంపెనీ ఎం డి ఆర్ రాఘవేంద్ర రిటైలర్ వినోద్ కుమార్ రైతులు కలిమెర రాములు, బొడిగె సాయిలు, బొడ్డుపల్లి వెంకటేష్, గంగదారి ఆశయ్య, బోడిగి నరసింహ, గంధమల్ల నరేష్ గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పీర్జాదిగూడ బీఆర్ఎస్ అధ్యక్షుడిగా బండారి



### కాంగ్రెస్ లో చేరినోళ్లు మళ్లీ వస్తానని అంటుండ్రు: మల్లారెడ్డి

**పిర్జాదిగూడ, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయడంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశానుసారం మంగళవారం మేడిపల్లి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ముఖ్య అతిధిగా మాజీ మంత్రి, మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నగర నూతన అధ్యక్షుడిగా బండారి రవీందర్, ప్రధాన కార్యదర్శిగా ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం వారికి షాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మాయమాటలతో ఇచ్చిన 6 గ్యారెంటీలు 4 నెలలకే ఆవిరైపోరాడంతో ప్రజలు అయోమయంలో పడ్డారన్నారు. గత ప్రభుత్వం కేసీఆర్ నాయకత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, వృద్ధులకు, వికలాంగులకు పింఛన్, కేసిఆర్ కిట్,ఐ.టీ, పారిశ్రామిక రంగాలలో గణనీయ అభివృద్ధి,మిషన్ కాకతీయ, మిషన్ భగీరథతో ఇంటింటికి మంచి నీరు అందించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. అందుకే తిరిగి అప్పటి రోజుల గురించి ప్రజలు ఇప్పుడు చర్చించుకుంటున్నారని,ఒకవైపు కరెంటు కష్టాలు మరోవైపు, నీళు లేక కండ్ల ముందే చేతికొచ్చిన పంట ఎండిపోయి పంట నష్టం, పండిన పంట సరైన ధర లేక, పంటను కొనుగోలు చేయకుండా కల్లాల్లోనే మగ్గిపోతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం కనికరించకపోవడంతో రైతుల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత మొదలైందన్నారు. రైతు బంధు లేదు, రైతు భరోసా లేదు, వృద్ధులకు 4 వేల పింఛన్ లేదు గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన పింఛన్ కూడా సరిగ్గా ఇవ్వడం లేదు. అందుకే ప్రజలు ఇప్పుడు యూ టర్న్ తీసుకుంటున్నారని కాంగ్రెస్ పై నమ్మకం పోయిందని గ్రామాలు, పట్టణల్లో ఇప్పుడు జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీపై నమ్మకం, విశ్వాసంతో కారు గుర్తుకే ఓటు వేయాలని ముక్తకంఠంతో అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారన్నారు.పార్టీని వీడిన ముఖ్య నేతలు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో గౌరవం లేకపోవడం, ప్రజల్లో వ్యతిరేకతతో తిరిగి పార్టీ మారాలానే ఆలోచనలో ఉన్నారన్నారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి,పాలక మండలి ఆధ్వర్యంలో అభివృద్ధిలో రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. గత మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్ పార్టీ ఎం.పి గెలిచిన తరువాత తిరిగి ఒక్కసారి ప్రజలకు కనిపించలేదని ఇప్పుడు మరో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి హెలికాప్టర్ వేసుకొని హలో అంటూ వస్తున్నారని తిరిగి బై బై చెప్పి వెళ్లిపోతారని ఏద్దేవా చేశారు.బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మా రెడ్డి స్థానికంగా ఉంటూ ఎన్నో సేవా,సామాజిక కార్యక్రమాలతో ప్రజల్లో మంచి గుర్తింపు పొందారని ఆయనకు ఓటు వేసి గెలిపిస్తే మనలో ఒకడిగా ఉంటూ మల్కాజ్గిరిని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తారన్నారు. మేయర్ జక్క వెంకట్ రెడ్డిమాట్లాడుతూ 24న జరిగే మల్కాజ్గిరి ఎం.పి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి నామినేషన్ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొనబోతున్నందున కార్యక్రమంలో పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో అవకాశం కల్పించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే మల్లారెడ్డి, మయర్ జక్క వెంకట్ రెడ్డి, కార్పొరేటర్లు, నాయకులు పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు.పార్టీని బలోపేతం చేయడంలో అందరిని కలుపుకొని కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొల్తూరి మహేష్,కౌడే పోచయ్య, మధుసూదన్ రెడ్డి, ఏంపల్ల అనంత రెడ్డి, నాయకులు లేతాకుల రఘుపతిరెడ్డి, బండి సతీష్ గౌడ్, కుర్ర శ్రీకాంత్ గౌడ్, ఏనుగు మనోరంజన్ రెడ్డి,జావీద్ ఖాన్,పైళ్ల ప్రభాకర్ రెడ్డి మల్లం వెంకటేష్ గౌడ్, బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు నిర్మల, డివిజన్ల అధ్యక్ష కార్యదర్శులు, మహిళలు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ శోభాయాత్ర



**గంభీరావుపేట, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** గంభీరావుపేట మండల కేంద్రంలో హనుమాన్ జయంతి సందర్భంగా హనుమాన్ దీక్ష పరుల ఆధ్వర్యంలో హనుమాన్ శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. శోభయాత్రను తిలకించడానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులు హనుమాన్ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పురవీధుల గుండా హనుమాన్ శోభాయాత్ర సాగింది.

## మణికొండలో హనుమాన్ చాలీసా పారాయణం



**మణికొండ, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** మణికొండ మున్సిపాలిటీ పరిధిలో హనుమాన్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. నవజ్యోతి యోజన సంఘం ఆధ్వర్యంలో హనుమాన్ దేవాలయంలో హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. నవజ్యోతి సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేనుగోపాల్,రంగమని, రత్నమాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పదిలో మెరిసిన ఆణిముత్యాలు



**గోకవరం, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** పదిలో మెరిసిన గోకవరం ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థినిలు ఇటీవల విడుదలైన ఫలితాల్లో ప్రతిభచాటారు. పదో తరగతి పరీక్ష ఫలితాల్లో భాగంగా ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు విజయకేతనం ఎగరవేశారు. మండల కేంద్రమైన గోకవరంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పదో తరగతి పరీక్ష ఫలితాల్లో బాలికల విజయం సాధించారు. పదిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలు నాగ సూర్య చక్ర (556), ఇందిరా సాయి దర్శిని (538), తనిష్క (523), అంజన (522), సత్య శ్రీ (520), లక్ష్మీ సత్య మనోజ్ఞ ( 513), ఎస్తేర్ రాణి (510), రాజశ్రీ (502) మార్కులు సాధించారు. విజేతలను మంగళవారం పాఠశాల ఆవరణలో ఘనంగా సన్మానించి, జ్ఞాపకాలను అందజేశారు. విజేతలకు మద్దాల బ్రదర్స్ సౌజన్యంతో అందజేసిన బహుమతులను విద్యా కమిటీ చైర్మన్ కణితి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు పల్లాల సత్యనారాయణ రెడ్డి చేతులు మీదుగా పదిలో మెరిసిన ( ప్రతిభ) చూపిన విద్యార్థినిలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యా కమిటీ సభ్యులు, విద్యార్థులు తదితరు పాల్గొన్నారు.

## నేటి నుండి పాఠశాలలకు సెలవులు



**కారేపల్లి, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** కారేపల్లి మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు రేపు బుధవారం నుండి జూన్ 11 వరకు ప్రభుత్వం సెలవులు ప్రకటించిందని మండల విద్యాశాఖ అధికారి దుగ్గిరాల జయరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా కారేపల్లిలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు పాఠశాలలకు సెలవులు ప్రకటించడం జరిగిందన్నారు. మండలంలోని ప్రైవేట్ పాఠశాలలు చెందిన యాజమాన్యం వేసవి కాలంలో శిక్షణ తరగతులు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పునాదులు దాటని రేగులగూడెం పంచాయతీ భవనం



**కారేపల్లి, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** కారేపల్లి మండల పరిధిలోని రేగుల గూడెం గ్రామంలో చేపట్టిన గ్రామ పంచాయ తీ నూతన కార్యా లయం పనులు పునాదుల దశలోని నిలిచి పోయాయి. ఈ కార్యాలయంతో పనులు ప్రారంభమైన అనేక గ్రామపంచాయతీలు పనులు పూర్తిచేసుకుని ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి. కానీ రేగులగూడెం గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ కార్యాలయం పనులు ఎప్పుడు పూర్తయితాయోనని పంచాయతీ వాసులు వాపోతున్నారు.

# ప్రజల విశ్వాసాలపై బీజేపీ దాడి

- సిపిఎం ఎన్నికల ప్రణాళిక కరదీపిక విడుదల
- సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్




**కడప, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్), సిపిఎం కడప జిల్లా కమిటీ కార్యదర్శి జి.చంద్రశేఖర్ కడప స్థానిక సిపిఎం జిల్లా కార్యాలయంలో 18వ సార్వత్రిక ఎన్నికలపై ఎన్నికల ప్రణాళిక కరదీపిక ను విడుదల చేస్తూ ప్రెస్ మీట్ నిర్వహించారు. భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు), సిపిఎం కడప జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ నేడు దేశంలోనీ పౌరుల సమానత్వం, వ్యక్తిగత విశ్వాసాలపై, కేంద్రంలో అపద్దరమ్మ ప్రధానిగా ఉన్న బిజెపి నరేంద్ర మోడీ దాడి చేస్తున్నారని, ప్రజా సమస్యలను గాలికి వదిలేసి, అడ్డదారిలో ఓట్ల కోసం, మెజార్టీ మతస్తులను రెచ్చగొట్టడం, భయాందోళనకుగురి చేయటం ద్వారా ఎన్నికల లబ్ధి పొందడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. రాజ్యాంగ వ్యతిరేక, చట్ట విరుద్ధ మోడీ ప్రసంగాలపై సుప్రీంకోర్టు ఎన్నికల కమిషన్లూ సుమోటోగా తీసుకొని క్రిమినల్ కేసు నమోదు చేసి విచారించాలని కోరారు. జాతీయ సమైక్యత, సమగ్రతలకు ముప్పు తెచ్చే ప్రసంగాలపై, జాతీయ ఎన్నికల కమిషన్ కొరడా ఝులిపించాలని కోరారు. గడిచిన 10 సంవత్సరాలుగా బిజెపి కేంద్ర ప్రభుత్వం జాతీయ సంస్థలన్నిటిని కార్పొరేట్లకు కారు చౌకగా అమ్మేస్తూ వచ్చారని గుర్తు చేశారు. కార్పొరేట్ల నుండి క్విడ్ ప్రోకో విధానం ద్వారా 32వేల కోట్ల రూపాయలు బిజెపి ఎన్నికల బాండ్లు సేకరించిందని, బిజెపి బహిరంగ అవినీతి చట్టబద్ధం చేసే ప్రయత్నాన్ని సుప్రీం కోర్టు ఆక్షేపిస్తూ అక్షింతలు వేసిన, లెక్కచేయకుండా, నేడు జరుగుతున్న బిజెపి ఎన్నికల మేనిఫెస్టోలో, ఎన్నికల బాండ్స్ పై చట్టం చేస్తామని నిస్సిగ్గుగా ప్రకటించింది అన్నారు.ధరలు అదుపు చేయకుండా, బ్లాక్ మార్కెట్ను నివారించకుండా, ప్రజలపై మోయలేని పన్నుల భారాలు వేస్తున్నారని విమర్శించారు. దేశ ప్రజల కట్టుబొట్టుపై, వారి ఆహార అలవాట్లపై, వారు మాట్లాడే భాష పై, వారి జీవన విధానంపై ఆంక్షలు పెడుతుందని, అప్రజాస్వామిక పద్ధతుల్లో పార్లమెంటులో చర్చ లేకుండా దొడ్డిదారిన చట్టాలు చేస్తున్నదని, వాటిలో కొన్ని సుప్రీంకోర్టు కొట్టిందని, అయినా బిజెపి మూర్ఖపు విధానాలు వదులుకోవడం లేదని విమర్శించారు.ఇది భారత రాజ్యాంగ లక్ష్యాలకు విరుద్ధమైనవని దేశ పౌరుల స్వాతంత్రాన్ని స్వేచ్ఛను, హరిస్తున్న బిజెపి విధానాలపై ప్రజలు ప్రతిఘటన ఉద్యమాలలో భాగస్వాములు కావాలని కోరారు. రాష్ట్రానికి ద్రోహం చేసిన మతోన్మాద బిజెపిని, టిడిపి, జనసేన కూటమిని, రాష్ట్రాన్ని మద్యం ఆంధ్రగా మార్చి, హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తున్న నిరంకుశ వైసీపీని 18వ సార్వత్రిక ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు.

రాష్ట్రంలోని వామపక్ష, లౌకిక, ప్రజాస్వామ్యక పార్టీలైన ఇండియా కూటమిలోని ప్రధానమైన కాంగ్రెస్, వామపక్షాల పార్టీల అభ్యర్థులను పార్లమెంటుకు,అసెంబ్లీ సెగ్మెంట్లకు ఎం.పీ.లుగా, ఎమ్మెల్యేలుగా గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈనెల 25వ తేదీ గురువారం ఉదయం 10గంటలకు కడప ప్రెస్ క్లబ్‌లో ఓటర్ల ప్రజా చైతన్యం పైసదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ ఎం.ఏ.గఫూర్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ కె.రామకృష్ణ కడప జిల్లా మాజీ జడ్పీజిల్లా చైర్మన్, రాజ్యసభ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్.తులసి రెడ్డి హాజరవుతున్నట్లు వారు తెలిపారు. కడప జిల్లా లోని పార్లమెంటుకు, అసెంబ్లీ సెగ్మెంట్లకు పోటీ చేస్తున్న "ఇండియా కూటమి" లోని కాంగ్రెస్, సిపిఐ, అభ్యర్థులు కూడా హాజరవుతారని కడప జిల్లాలోని ఏడు నియోజకవర్గాల నుండి సిపిఎం నాయకత్వం హాజరవుతారని వారు తెలిపారు. ఈ ప్రెస్ మీట్ లో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.మనోహర్, ఏ.రామ్మోహన్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కే.శ్రీనివాసు రెడ్డి, బి.దస్తగిరి రెడ్డి, సిపిఎం కడప నగర కమిటీ సభ్యులు ఎస్.రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మేడే పోస్టర్ ఆవిష్కరించిన వాసిరెడ్డి



**ఖమ్మం, ఏప్రిల్ 23(నిఘా న్యూస్):** మేడే స్ఫూర్తితో కార్మిక హక్కుల రక్షణకై పోరాడాలని ఏఐటియుసి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య పిలుపు నిచ్చారు. మంగళవారం స్థానిక సిపిఐ కార్యాలయం గిరి ప్రసాద్ భవన్ లో 138వ మేడే దినోత్సవ గోడ ప్రతులను స్థానిక ఏఐటియుసి నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడే అనేది పోరాట స్ఫూర్తికి చిహ్నమని పని గంటల తగ్గింపు కోసం మొదలైన పోరాటం అనేక ఉద్యమ పోరాట విజయాలను అందించిందన్నారు. 180 దేశాలలో నిర్వహించుకునే మేడే ఉత్సవాలు కార్మిక హక్కుల రక్షణ దినోత్సవంగా పాటించాలన్నారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి శింగు నర్సింహారావు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గాదె లక్ష్మి నారాయణ. తోట రామాంజనేయులు, నాయకులు రావి శివరామకృష్ణ, ఎండి జాకీరుద్దీన్, పేరబోయిన మోహన్రావు,పోటు పూర్ణచంద్రరావు,మేకల రవి తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ కాంగ్రెస్ అభ్యర్థిగా సత్యా రెడ్డి నామినేషన్

### విశాఖ స్థానానికి మూడు నామినేషన్లు దాఖలు





**విశాఖపట్నం, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** విశాఖపట్టణం పార్లమెంటు స్థానానికి ఆరో రోజు మంగళవారం మూడు నామినేషన్లు దాఖలయ్యాయి. నవతరం పార్టీ నుంచి గండికోట రాజేశ్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ నుంచి పులుసు సత్యనారాయణ రెడ్డి, స్వతంత్ర అభ్యర్థినిగా మల్ల శ్రావణి నామినేషన్లు వేశారు వారి నుంచి విశాఖ పార్లమెంటు నియోజకవర్గ ఆర్.వో.,జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున తన కార్యాలయంలో సంబంధిత పత్రాలను స్వీకరించారు ఇదిలా ఉండగా ప్రజాశాంతి పార్టీ నుంచి కిలారి ఆనంద్ పాల్ మంగళ వారం మరొక సారి రెండో సెట్ పత్రాలను ఆర్.వో.కు అందజేశారు. జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్ నామినేషన్ పత్రాలను పరి శీలించి అభ్యర్థులకు సహకారం అందించారు.

## పాలకుర్తిలో ప్రైవేటు ఆసుపత్రుల తనిఖీలు



**పాలకుర్తి, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** జనగామ జిల్లా కలెక్టర్, డిఎంహెచ్ఓ, ఆదేశాల మేరకు పాలకుర్తి మండల కేంద్రంలోని మంగళవారం పలు ప్రైవేట్ ఆసుపత్రులను పలు క్లినిక్ లను తనిఖీలు చేశారు. ప్రైవేట్ హాస్పిటల్స్ క్లినిక్ లు సందర్శించి పేషెంట్లకు సంబంధించి రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవి రాథోడ్, డాక్టర్ స్ఫూర్తి, సూపర్వైజర్, శ్రీనివాస్ రెడ్డి, చందర్ వేణు తదితరులు పాల్గొన్నారు.

## కష్టాలను తొలగించే వాడు హనుమంతుడు

### తొగుట పీఠాధిపతి మాధవానంద సరస్వతి



**తూప్రాన్, ఏప్రిల్ 23(నిఘా న్యూస్):** ప్రజలకు ఎలాంటి కష్టాలు ఉన్న ఎలాంటి కష్టాలలో హనుమంతుని భక్తి శ్రద్ధలతో పూజిస్తే కష్టాల నుండి రక్షిస్తాడని తొగుట పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామి పేర్కొన్నారు. తూప్రాన్ పెద్ద చెరువు కట్ట వద్ద గల బాల వీరాంజనేయ స్వామి ఆలయాన్ని సందర్శించిన సందర్భంగా భక్తులకు అనుగ్రహ భాషణం చేశారు. భక్తి కార్యక్రమాలలో దేవాలయాలలో తప్పనిసరిగా కూర్చుని భోజనం చేయాలని అలా చేస్తేనే ఫలితం వస్తుందని ఆయన తెలిపారు. హనుమాన్ జయంతి వేడుకలు మనోహరాబాద్ మండలాలలో ఘనంగా జరిగాయి. గ్రామాలలో హనుమాన్ వేసినవారు సోమవారం మాల విరమణ చేశారు. హనుమద్ హెూమం గణపతి హెూమం కార్యక్రమాలలో పాల్గొన్నారు. తూప్రాన్ పెద్ద చెరువు కట్ట వద్దగల బాల వీరాంజనేయ దేవాలయం వద్ద సుమారు 200 మంది భక్తులు హనుమాన్ మాల విరమణ దేవాలయ చైర్మన్ ఆత్రేయ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం పూజల్లో పాల్గొన్నారు. అనంతరం హనుమత్ హెూమం గణపతి హెూమం కార్యక్రమం జరిగాయి. మంగళవారం అర్చన కార్యక్రమంలో లక్ష ఆకు పూజ కార్యక్రమం లక్ష పూల పూజ కార్యక్రమం కనుల పండుగగా జరిగింది అనంతరం సామూహిక సత్యనారాయణ కథలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తొగుట పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామి హనుమంతునికి ప్రత్యేక పూజలు చేసి అనంతరం అనుగ్రహ భాషణం చేశారు హనుమాన్ జయంతి సందర్భంగా పుణ్యవచనం గణపతి పూజ అఖండ దీపారాధన అంకురార్పణము సుందరకాండ పారాయణము మన్యుసూక్త పారాయణము సీతారామ మన విగ్రహాలకు పూజలు చేశారు. అమ్మవారికి ఓడి బియ్యం కుంకుమార్చన కార్యక్రమాలు జరిగాయి. హనుమాన్ జయంతి సందర్భంగా శివంపేట ఎంపీపీ కల్లూరు హరి కృష్ణ, తూప్రాన్ మున్సిపల్ ప్రజా ప్రతినిధులు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు ప్రముఖులు స్వామిని దర్శించుకున్నారు. వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదంతో పాటు అన్న ప్రసాదాన్ని అందజేశారు.

## కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డి అవినీతి పరుడు

### బిజెపి ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి



**తాండూరు, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** మే నెలలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలు బిజెపి పార్టీకే అధికారంలోకి తెస్తారని చేవెళ్ల నియోజకవర్గం బిజెపి ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి వెల్లడించారు. తాండూరు పట్టణ కేంద్రంలోని ఎంపీటీ ఫంక్షన్ హాల్ లో బిజెపి బూత్ కమిటీ సమావేశం, నియోజకవర్గ బిజెపి కార్యకర్తల విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చేవెళ్ల నియోజకవర్గం బిజెపి ఎంపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి కార్యకర్తలు అందరూ ఐక్యమత్యంతో ఉండి, తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి అవినీతిపరుడు అని విషయం తెలుసుకున్న ప్రజలు ఎన్నికల ప్రచారాల్లోకి వెళితే ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి సమావేశాలను బహిష్కరిస్తున్నారని, ప్రజలు తిరగబడుతున్నారని వారు మండిపడ్డారు. కావున ప్రజలు బిజెపి పార్టీ వైపే మొగ్గు చూపుతున్నారని అన్నారు. బిజెపి ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని పేర్కొన్నారు. బిజెపి ప్రభుత్వంలోనే ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందుతున్నాయని వివరించారు. బిజెపి ప్రభుత్వం లోనే ప్రజలు సుభిక్షంగా ఉన్నారని వెల్లడించారు. మైనార్టీలు సైతం బిజెపి ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని తెలిపారు. బిజెపి కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా ఉంటూ తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు యు. రమేష్ కుమార్, ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా, బిజెపి రాష్ట్ర నాయకులు నాగారం నర్సింలు, మనోహర్ రావు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్, బిజెపి సీనియర్ నాయకులు రాజ్ కుమార్ కుల్కర్ణి, బషీరాబాద్ బిజెపి మండల అధ్యక్షులు రాఘవేందర్, బిజెపి సీనియర్ నాయకులు బంటారం భద్రేశ్వర్, బిజెపి జిల్లా నాయకులు సాహు శ్రీలత, కౌన్సిలర్ బంటారం లలిత, కౌన్సలర్లు, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విదేశాలకు వెళ్తున్న వ్యక్తి... రోడ్డు ప్రమాదంలో మృతి



**ఉప్పల్, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** ఉప్పల్ నల్ల చెరువు కట్ట మైసమ్మ దగ్గర బస్ కింద పడి బీటెక్ విద్యార్థి మృతి చెందిన సంఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే మేడిపల్లి సత్యనారాయణ పురంనకు చెందిన దొంతురి మధుసూదన్ రెడ్డి, సుష్మ దంపతులకు ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు వర్షిత్ (23)ఇంజనీరింగ్ పూర్తి చేశాడు. విదేశాలకు వెళ్లడానికి ప్రయత్నం చేస్తున్నాడు. మంగళవారం ద్విచక్ర వాహనం మీద ఇంటి దగ్గర నుంచి హిమాయత్ నగర్ కు బ్యాంకు పని మీద వెళ్తుండగా ఉప్పల్ నల్లచెరువు కట్ట మైసమ్మ ఆలయం దగ్గర బైక్ స్కిడ్ అయి రోడ్డుమీద పడ్డాడు. అంతలోనే వెనుక నుంచి వస్తున్న ఆర్టీసీ బస్సు తల మీద నుంచి వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ హాస్పిటల్ కు తరలించారు.

## పాలమూరుకు అన్యాయం చేసిన కేసీఆర్

### ఆరు గ్యారంటీలను ఆపి వేసేందుకు కుట్రలు

### అగస్ట్ 15వ తేదీలోపు రుణమాఫీ



**పెబ్బేరు, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** జోగులాంబ అమ్మవారి సాక్షిగా మాట ఇస్తున్నానని, పంద్రాగస్ట్ లోగా తాను రుణమాఫీ చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. మంగళవారం నాగర్ కర్నూలులోని బిజినేపల్లిలో నిర్వహించిన కాంగ్రెస్ జనజాతర సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా ఆపేందుకు కుట్ర జరుగుతోందని ఆరోపించారు. పాలమూరు ప్రజలందరం ఏకమై జిల్లాను అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. పాలమూరు జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులన్నింటిని తాము తప్పకుండా పూర్తి చేస్తామన్నారు. పాలమూరును బంగారం నేలగా మార్చుకునే అవకాశం మనకు వచ్చిందన్నారు. అగస్ట్ 15వ తేదీలోపు రుణమాఫీ చేయకుంటే రాజీనామా చేస్తారా అని అంటున్నారని, కానీ తప్పకుండా రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. దేశానికే ఆదర్శవంతమైన నాయకులను పాలమూరు గడ్డ ఇచ్చిందన్నారు. డెబ్బై ఏళ్ల తర్వాత ముఖ్యమంత్రి అయ్యే అవకాశం పాలమూరు బిడ్డకు దక్కిందన్నారు. బీఆర్ఎస్ హయాంలో పాలమూరు గడ్డకు అన్యాయం జరిగిందని ఆరోపించారు. గతంలో కరీంనగర్‌లో ఓటమి భయంతోనే కేసీఆర్ పాలమూరు నుంచి ఎంపీగా పోటీ చేశారని వ్యాఖ్యానించారు. పాలమూరు ప్రజలు కేసీఆర్?ను పార్లమెంటుకు పంపించారని, కానీ ఆయన మాత్రం అన్యాయమే చేశారని మండిపడ్డారు.

## వందేళ్లు ఉండాల్సిన వంతెన... ఒట్టి గాలికే కూలింది



**పెద్దపెల్లి, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** పెద్దపెల్లి జిల్లా ఓడేడు నుండి గర్మిళ్లపల్లి మీదుగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు రాకపోకల సౌకర్యార్థం మానేరు వాగుపై వంతెన నిర్మాణం సాగించారు. సుమారు ఆరు సంవత్సరాల క్రితం నిర్మాణం చేపట్టిన ఈ వంతన నేటికీ పూర్తికాలేదు. కాంట్రాక్టర్ల నిర్లిప్తత అలసత్వం పనుల్లో లోపాలు ఉన్నాయని ఆరోపణలు వెల్లువెత్తినా కాంట్రాక్టర్ల పనితీరులో మార్పు రాలేదు. ఈ వంతెన నిర్మాణంలో అనేక అవకతకలు జరిగినట్లు సోమవారం వీచిన ఈదురు గాలులకు కూలిన వంతెన నిదర్శనం. రాత్రి వేళలో వంతెన కూలడం వలన ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు కానీ ఆస్తి నష్టం జరిగినట్లు తెలుస్తుంది. జరిగిన సంఘటనలో ఆస్తి నష్టం సేకరించి ఆ నష్టం కాంట్రాక్టర్స్ ల ద్వారా వసూలు చేయాలని ఈ పనులు నడిపిన కాంట్రాక్ట్ సంస్థకు కాంట్రాక్టు రద్దు పరచి ఇంజనీర్లపై కాకుండా సంస్థ యజమాన్యులపై సివిల్ క్రిమినల్ కేసు నమోదు చేసి సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ప్రజా ప్రతినిధులు స్థానిక ప్రజలు డిమాండ్ చేశారు.

## విద్వేషాలను రెచ్చగొడుతున్న మోడీ

- ప్రధానిపై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలి
- బిజెపిని ఓడించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి
- సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి రమేష్ రాజా డిమాండ్




**పాలకుర్తి, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** పార్లమెంటు ఎన్నికల సందర్భంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ విద్వేషాలను రెచ్చగొడుతూ మాట్లాడుతున్నారని సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా అన్నారు. జనగాం జిల్లా పాలకుర్తి నియోజకవర్గం కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచార సభలలో మోడీ అసహనం వ్యక్తం చేస్తూ మాట్లాడుతున్నారని, హిందూ - ముస్లింల మధ్య మతపరమైన చిచ్చుపెట్టే ప్రసంగాలు చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. గుజరాత్ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో నరేంద్ర మోడీ చేసిన వ్యాఖ్యలపై కేంద్ర ఎన్నికల కమిషన్ ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రశ్నించారు. మోడీపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కేంద్ర ఎన్నికల చీఫ్ కమిషనర్ కు సిపిఐ (యంయల్) లిబరేషన్ పొలిట్ బ్యూరో లేఖ రాసిందని తెలిపారు. రాజ్యాంగంపై, ప్రజాస్వామ్యంపై ఏ మాత్రం గౌరవం లేకుండా ఎన్నికల ప్రవర్తన నియమావలిని నరేంద్ర మోడీ ఉల్లంఘించారని, చట్ట ప్రకారం నరేంద్ర మోడీ శిక్షార్హుడు అని తెలిపారు.

400 సీట్లు గెలిస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తామని బిజెపి చెబుతుందని, లౌకిక రాజ్యాన్ని మత రాజ్యంగా మార్చే కుట్ర చేస్తుందని రమేష్ రాజా తెలిపారు. మనుస్మృతిని అమలు చేయాలని చూస్తుందని, అదే జరిగితే మధ్యయుగాలనాటి బానిస సమాజం ఏర్పడుతుందని, తిరోగమన సమాజాన్ని ఆర్ఎస్ఎస్, బిజెపి కోరుకుంటుందని దుయ్యబుట్టారు. పౌరసత్వం అమలు ద్వారా రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నం చేస్తోందని, ఎస్సీ ఎస్టీ అణగారిన తరగతులపై మూక దాడులకు పాల్పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మణిపూర్ మంటలకు బిజెపి కారణమని, ముస్లింలు, క్రైస్తవులు, కమ్యూనిస్టు, హక్కుల కార్యకర్తల హత్యలు, అత్యాచారాలు, ఉపా కేసులు పెరిగాయని, హిట్లర్, ముస్సోలినీ తరహా పాలన, అప్రకటిత ఎమర్జెన్సీ అమలు అవుతుందని తెలిపారు. రాజ్యాంగాన్ని గౌరవించని బిజెపికి ఓట్లు అడిగే నైతికత లేదని ఆయన అన్నారు. గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయలేదని, దానిపై జవాబుదారితనం లేదని, అందుకే రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని, తద్వారా ఈ ఎన్నికల్లో గెలవాలనుకుంటున్నారని వివరించారు. దేశ సమగ్రత సార్వభౌమత్వాన్ని దెబ్బతీస్తున్న మతోన్మాద పాలకులకు దేశ ప్రజలు ఈ ఎన్నికల్లో తిరస్కరించి బుద్ధి చెప్పాలని ఆయన అన్నారు. రాచరిక పరిపాలన కోరుకుంటున్నారని, మూడో సారి బిజెపి మోడీ గెలిస్తే ఎన్నికలను రద్దు చేసే ప్రమాదం ఉంటుందని రమేష్ రాజా అన్నారు. బిజెపి రోజురోజుకీ బలహీనపడుతుందని, ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలు, వామపక్షాలు బలోపేతం అవుతున్నాయని గుర్తు చేశారు. దేశవ్యాప్తంగా బిజెపిని నిలువరించేందుకు ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీగా సిపిఐ (యంయల్) లిబరేషన్ పార్టీ కీలక పాత్ర పోషిస్తుందని, నిర్ణయక శక్తిగా ఎదుగుతుందని తెలిపారు. సిపిఐ (యంయల్) లిబరేషన్ పోటీ చేయని స్థానాల్లో ఇండియా కూటమిని బలపరుస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ (యంయల్) లిబరేషన్ జిల్లా ఇంచార్జ్ అనంతోజు రజిత, సీనియర్ జిల్లా నాయకుడు జీడి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## పున్నమి వెలుగుల్లో పొన్నసేవపై స్వామివారు

**గంభీరావుపేట, ఏప్రిల్ 23(నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని అతి పురాతన శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు కన్నుల పండువగా నిర్వహిస్తున్నారు.శ్రీ సీతారామస్వామి ఉత్సవ విగ్రహాలను పున్నమి వెలుగుల్లో పొన్నసేవపై హన్ మత్ వాహనంపై పురవీధుల గుండా ఊరేగించారు. స్వామివారికి మహిళలు పెద్ద ఎత్తున మంగళ హారతులతో స్వాగతం పలికారు.



Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com